ముసాయిదాపై పరిషత్తులో చర్చ సమాప్తం
5-వ పేజీ

ఆంధ్రపత్రిక

317229

హైదరాబాదులో హిందూముస్లింసఖ్యత
3 వ పేజీ

The Andhra Patrika, Madras. } Regd. No. M. 1118 Vol. 35 No. 218 THURSDAY 11th NOVEMBER 1948 వెల ఒక అణా { Founder: K. Nageswara Rao

చైనా రాజధానిపైకి కమ్యూనిస్టు సేనల త్రిముఖ దండయాత్ర

నాంకింగ్‌కు ప్రమాద పరిస్థితి

ఉత్తరదిశన ప్రభుత్వ రక్షణల విచ్ఛేదం: షాంఘైలో ఆహారవిషమస్థితి: దొమ్మీలు

షాంఘై, నవంబరు 9: చైనా రాజధాని నాంకింగ్ నగరమునకు ఉత్తరమున వున్న హ్సూచౌపట్టణ రక్షణవలయమును అపారసంఖ్యా బలముగల కమ్యూనిస్టుసేనలు భేదించి, మూడు దిక్కులనుండి రాజధానిపైకి కమ్ముకొని వచ్చుచున్నట్లు ఇక్కడికి వచ్చిన వార్తలు తెలుపుచున్నవి. పోలీసు కవచశకటములు షాంఘై నగరవీధులలో వీరవిహారముచేయుచు ఆహారసమస్య విషమపరిణామమువల్ల ఏర్పడిన అశాంతిని అణచివేయుచున్నవి. ఇంతటి ఘోరక్షామ పరిస్థితి గత శతాబ్దములో ఎన్నడూ ఏర్పడలేదు.

హ్సూచౌ నగరమునుగాని, పెంగ్పూనుగాని కమ్యూనిస్టుల బారినుండి కాపాడుశక్తి సామర్థ్యములు ప్రభుత్వసేనలకు లేదని పరిశీలకులు అభిప్రాయపడుచున్నారు. చైనాప్రభుత్వసేనల మనోనిబ్బరము అతి హీనస్థితిలో వున్నది. హ్సూచౌ, పెంగ్పూ నగరములు రాజధాని నాంకింగ్‌కు 170 మైళ్ల దూరమున ఉత్తర రైలుమార్గముపై వున్నవి.

రాజధాని నాంకింగ్‌ను రక్షించుట అసంభవమని తేలగానే ప్రభుత్వపక్షమైన కూమింటాంగ్‌పార్టీలోని కొన్నివర్గములు కమ్యూనిస్టులతో చేరి మిశ్రమ ప్రభుత్వ మేర్పరుచుటకు ప్రయత్నములు తప్పక చేయగలవని పరిశీలకులుభావించుచున్నారు.

లించెంగ్ పతనము

నాంకింగ్‌కు 200 మైళ్లు ఉత్తరముగనున్న ప్రభుత్వ ప్రధానరక్షణ కేంద్రము లించెంగ్ కమ్యూనిస్టులకు లొంగిపోయినది. ఇది చాంగ్‌కైషేక్ రాజధాని ప్రథమ రక్షణశ్రేణిలోనిప్రాంతము. రక్షణశ్రేణిలో ఇక్కడ ఏర్పడిన గండినుండి జనరల్ చెన్‌ఇ అధ్వర్యమున కమ్యూనిస్టు సైనిక

5 వ పేజీ చూడుడు

చైనాలో కొత్త ప్రభుత్వము

నాన్కింగు, నవంబరు 9: జనరల్ వాంగ్‌చుస్ అధిపత్యముకింద ఏర్పడిన కొత్తప్రభుత్వమునకు చంగ్-కై-షేక్ తన అధికారములు స్వాధీనము చేయుచున్నట్లు నమ్మకముగా తెలియుచున్నది. వాంగ్‌చుస్ ప్రధానిగా నియమించబడినట్లును, ఆయన తన మంత్రులను ఏర్పాటు చేసుకొనునట్లును జంగ్-కై-షేక్ ప్రకటన చేయునట. ఈ ప్రభుత్వము ప్రతినిర్ణయమునకును చాంగ్-కై-షేక్ అనుమతిపుచ్చుకో నవసరముండదట. ఏ తీర్మానముపైన గాని ఓడిపోయినచో ఈప్రభుత్వము పదవీత్యాగము చేయగలదట. వీరు సమావేశముకాగానే నూతన ఆర్థికపథకమునుగురించి శాసనముచేయుదురని తెలియుచున్నది.

నహాస్ పాషాపై హత్యా ప్రయత్నం

కయిరో, నవంబరు 9: వాఫ్టుపార్టీ నాయకుడును, మాజీ ఈజిప్టు ప్రధానియు అయిన నహాస్ పాషా గతరాత్రి తన ఇంటి ముందు కారునుంచి దిగుచుండగా మరియొక కారులోనుంచి కొందరు దుండగులు ఆయనపై తుపాకులుపేల్చి, ఆయన దిక్కుగా రెండు చేతిబాంబులు విసిరి పారిపోయిరి. నహాస్ పాషాను హత్యచేయుటకిది ఆరవప్రయత్నము. ఆయనకు ఎట్టి ప్రమాదమును జరుగలేదు గాని మరి నలుగురికి గాయములుతగిలినట్లును, ఇద్దరు ప్రమాదస్థితిలో ఉన్నట్లును తెలియుచున్నది. కయిరోలో బందోబస్తు ఏర్పరచబడినది. నహాస్ పాషాగారి భవనమునకు పోవు మార్గములను పోలీసులు మూసివేసిరి.

కాంగ్రెసుపార్టీ సమావేశం

ఢిల్లీ, నవంబరు 9: భారత రాజ్యాంగ పరిషత్తులోని కాంగ్రెసుపార్టీ సభ్యులందరును యీనెల 12 తేదీ సాయంకాలము 3 గం॥కు ఢిల్లీలోని రాజ్యాంగపరిషత్తు భవనమందు సమావేశమయ్యెదరు.

నైరృతి ఆఫ్రికాపై ధర్మకర్తృత్వ స్థాపనకు దక్షిణాఫ్రికా అసమ్మతి

సమితిసంఘంలో తీవ్రవిమర్శ: చర్చ వాయిదా

పారిస్, నవంబరు 9: నైరుతి ఆఫ్రికాపై, ఐక్యరాజ్యసమితి ధర్మకర్తృత్వాధికారమునకు తాము ఒప్పుకొనేది లేదని, దక్షిణాఫ్రికా ప్రతినిధివర్గ నాయకుడు ఎరిక్‌లో ప్రకటించగనే, ధర్మకర్తృత్వ సంఘచర్చ, తలవనితలంపుగా వాయిదా పడెను. తమ అభిప్రాయముల వెల్లడించుటకు ముందు ఆలోచనకు కొంత వ్యవధి కావలెనని, ఇరాక్ ప్రతినిధి ఖారిడి సూచించగా యీ సూచనను, భారతప్రతినిధి వర్గనాయకురాలు, శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ బలపరిచినది. దక్షిణాఫ్రికా ప్రతినిధి వర్గనాయకుడు, అనేక విషయములను లేవదీసెనని, వీటన్నింటిపై తాము మాట్లాడవలసినది చాలాఉన్నదని శ్రీమతిపండిట్ అనెను.

చైనాప్రతినిధి మాట్లాడుచూ, ఐక్యరాజ్యసమితి మెజారిటీ నిర్ణయమును దక్షిణాఫ్రికా పదేపదే ఉల్లంఘించుచున్నదని నైరుతి ఆఫ్రికాపై సర్వస్వతంత్రాధిపత్యం దక్షిణాఫ్రికాకు లేదని అనెను.

నైరుతి ఆఫ్రికా దక్షిణాఫ్రికా యూనియన్‌కు సంశ్లిష్టముగా నున్న భాగముగనుక యూనియన్‌లో కలిపివేయవలెనను వాదమును ఐక్యరాజ్యసమితి ఆమోదించుట చాలా ప్రమాదకరమని, చైనా ప్రతినిధి హెచ్చరించెను.

ఇరాక్, భారతప్రతినిధుల సూచన ప్రకారము, చర్చ రేపటికి వాయిదా పడెను.

ఎరిక్‌లో ప్రసంగం

పూర్వం జర్మనీ వలసయైన నైరుతి ఆఫ్రికాను ధర్మకర్తృత్వ పాలన క్రింద పెట్టుట, దక్షిణాఫ్రికా ప్రజలకుగాని, నైరుతి ఆఫ్రికా ప్రజలకుగాని శ్రేయోదాయకంకాదు, అందుచేత ధర్మకర్తృత్వ పాలనకు అంగీకరించేదిలేదు. అని దక్షిణాఫ్రికా ప్రతినిధివర్గ నాయకుడు ఎరిక్‌లో నేడు ధర్మకర్తృత్వ సంఘసమావేశంలో స్పష్టముగా ప్రకటించెను నైరుతి ఆఫ్రికాకు, దక్షిణాఫ్రికాకు మధ్య ఒడంబడిక కుదిరినది. ఈ ఒడంబడిక ప్రకారం యిదివరకు మాండేట్‌లో నిర్వచించబడిన పద్ధతులప్రకారం, నైరుతి ఆఫ్రికా దక్షిణాఫ్రికా యూనియన్‌తో సంఘటితపర్చబడును కాని, యూనియన్‌లో లీనముచేయబడదు. ప్రజాశ్రేయస్సు దృష్టిలో [illegible] నైరుతి ఆఫ్రికా పరిపాలించ [illegible]. యూనియన్ పార్లమెంటుకు నైరుతి ఆఫ్రికా తరఫున ప్రతి[illegible]. దక్షిణాఫ్రికా యూనియన్ [illegible] ములుగా నున్న నాల్గు రాష్ట్రముల శాసనసభలకున్న అధికారములకంటె, ఎక్కువ అధికారములే, నైరుతి ఆఫ్రికా శాసనసభకు కల్పించబడును."

నైరుతి ఆఫ్రికా, దక్షిణాఫ్రికాలు కుదుర్చుకొనిన ఒడంబడిక బిల్లు రూపేణా, యీసారి యూనియన్ పార్లమెంటుకు ప్రతిపాదింపబడును.

నైరుతి ఆఫ్రికాపై ఐక్యరాజ్యసమితి అధికారమును ఒప్పుకొనవలసిన నైతిక బాధ్యత దక్షిణ ఆఫ్రికాకు వున్నదని గుర్తింపజాలము" ఎరిక్‌లో ఉద్ఘాటించెను.

ఎరిక్‌లో ప్రకటనకు, రేపుధర్మకర్తృత్వ సంఘ సమావేశములో భారత ప్రతినిధివర్గ నాయకురాలు శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ సమాధాన మొసంగును. శ్రీమతి పండిట్ సమాధానము చాలా నిశితముగా నుండునని అనుకొనుచున్నారు.

విలాసవస్తువులపై దిగుమతి సుంకముల హెచ్చింపు

అధిక చలామణీ నిరోధమునకు భారతప్రభుత్వ నిర్ణయము

న్యూఢిల్లీ, నవంబరు 9: అధిక ద్రవ్య చలామణిని అరికట్టుటకు భారతప్రభుత్వం నేడు మరికొన్ని అదనపు చర్యలను తీసుకున్నది. విలాసవస్తువులపై దిగుమతి సుంకములను వృద్ధిచేయుట, బట్టలపై ఎగుమతి సుంకములను నూరింట 25 వంతులనుంచి నూరింట 10 వంతులకు తగ్గించుట, ఆముదము, ఆముదపు విత్తులపై ఎగుమతి పన్నును పూర్తిగా రద్దుచేయుట యీ చర్యలలో ప్రధానమైనది.

భారత ప్రభుత్వం ఈ విషయమును గురించి నేడొక ప్రకటన కావించెను:

వస్తూత్పత్తిని అధికమొనర్చి ద్రవ్యోల్బణమును అరికట్టుటకు తాము ఏ విధానమును అనుసరించదలచినదీ సవివరముగా నిరూపించుచూ, భారతప్రభుత్వం అక్టోబరు 4, 22 వ తేదీలలో రెండు ప్రకటనలను కావించెను. దేశంలో చలామణి అవుతున్న డబ్బును తగ్గించివేసి పారిశ్రామికాభివృద్ధికి ధనము లభించునట్లు చేయవలెనని, భారత ప్రభుత్వం తీర్మానించుకున్నట్లు ఆ ప్రకటనలలో విశదము చేయబడెను.

విలాస వస్తువులపై పన్నులను పెంచినచో ఈ రెండు లక్ష్యములు ఏకసమయములో నెరవేరగలవు. ఈ ఉద్దేశ్యంతో భారతప్రభుత్వం కొన్ని విలాస వస్తువులపై దిగుమతి సుంకములను పెంచుతూ నేడు ఒక ఆర్డినెన్సును జారీ చేసెను.

బీర్, బ్రాండీ, ఏల్, విస్కీ మొదలు

(4-వ పేజీ చూడుడు)

ఫ్రెంచి ఎన్నికలలో డిగాల్ విజయం

పారిస్, నవంబరు 9: ఫ్రెంచి ఉన్నత శాసనసభ ఎన్నికల పూర్తి వివరములు వచ్చినవి. వివిధ పార్టీలవారు ఈక్రింది విధముగా గెలిచిరి: డిగాలిస్టులు 116, సోషలిస్టులు 48, రాడికల్సు 46, స్వతంత్రులు 19, కమ్యూనిస్టులు 16, రిపబ్లికనులు 14, ఉదిపక్షము 3, తదితరులు 7, మొత్తము 269 సీట్లు.

ఇప్పటికే 123 సభ్యులు డిగాల్‌పార్టీ ప్రతిజ్ఞ పుచ్చుకొన్నట్లు తెలియుచున్నది. ఈ ఎన్నికల ఫలితముగా ఫ్రెంచి ప్రధాని తన మిశ్రమ మంత్రివర్గములో మార్పులు చేయుటకు సన్నద్ధుడయ్యెను. నేటి సాయంకాలము జరుగు సమావేశములో ఈ మార్పులు తెలియగలవు.

చైనాలోని అమెరికన్ ఆశ్రితులకు 3 నౌకలు

వాషింగ్టన్, నవంబరు 10: చైనాలో ఉన్న అమెరికన్ సైనికుల ఆశ్రితులను సుమారు 1000 మందిని అమెరికాకు చేరవేయుటకు మార్కప్రాచ్య మండలి అమెరికన్ నౌకాదళమువారు 3 నౌకలను చైనాకు పంపినట్లు టోకియో వార్తలు తెలుపుచున్నవి.

అధినివేశముల స్వేచ్ఛా సంబంధం

బ్రిటిషు ప్రధాని అట్లీ అభిభాషణ

లండన్, నవంబరు 10: "అధినివేశ రాజ్య కూటమికి చెందిన వివిధ దేశములలోనూ ఇటీవల అభివృద్ధికరమైన అనేక రాజ్యాంగ పరిణామములు సంభవించినవి. ఈ రాజ్యాంగ పరిణామములకు అనుగుణ్యముగా కామన్వెల్తు స్వరూపమును ఇప్పుడు సవరించడమైనది. అనగా కామన్వెల్తులోని వివిధ దేశములమధ్యన నెలకొని ఉన్న అన్యోన్య సంబంధబాంధవ్యములను, ఆయా రాజ్యములలో సంభవించిన ఆంతరంగిక రాజ్యాంగ పరిణామములకు అనురూపముగా సంస్కరించవలసి వచ్చినది." అని బ్రిటిషు ప్రధాని క్లెమెంటు అట్లీ గిల్డుహాలులో లండను పురపాలక సంఘాధ్యక్షుడు ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ "కామన్వెల్తులోని వివిధ రాజ్యములమధ్య సంబంధ బాంధవ్యములు మారుతూ ఉండడం సహజమే; రాజ్యాంగ పురోభివృద్ధికి ఇది సంకేతము. అన్యోన్య సహకారముకొరకు నూతన పద్ధతులనూ, పరస్పర సంప్రతింపులకు నవ్య మార్గములనుఅనుక్షణమూఅన్వేషించవలెను. ప్రతి భాగము నిరంతరమూ అభివృద్ధి చెందుచు ఉన్నయెడల, ఆయా భాగముల మధ్య సమశ్రుతి, సంవాదమూ సాధించుట ఒక్కొక్కతూరి దుష్కరముకావచ్చును. కాని ఇదంతా జీవితానికీ, అభివృద్ధికి సహజ

(5-వ పేజీ చూడుడు)

"అంతర్జాతీయ సహకారము అవసరము"

నెహ్రూ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, నవంబరు 10: నేడిచ్చట ఆరంభమైన అంతర్జాతీయ వాతావరణ సంస్థయొక్క ఆసియా ప్రాంతీయశాఖవారి సమావేశమును ఆరంభించుచు ఇండియా ప్రధాని పండిత జవహర్లాలు నెహ్రూ అంతర్జాతీయ సహకారముద్వారా సాధ్యముకానిదంతయు అసాధ్యమేననియు, వాతావరణసమస్యలు పొలిమేరలను గుర్తించునవి కావనియు, వాటినిగురించి చర్చించుటకుగాను అనేకదేశాల ప్రతినిధులు పరస్పర సహకారభావముతో వచ్చియున్నారనియు, సహకారముయొక్క ఆవశ్యకతను గుర్తించియు అనేక దేశములవారు సంకుచితమైన జాతితత్వములను అవలంబించుట శోచనీయమనియు ఉద్ఘాటించెను.

ఈ సమావేశములో పాల్గొనుటకు బర్మా, సింహళము, హాంకాంగు, ఇండియా, ఇండోచైనా, ఇండోనేసియా, జపాను, మలయా, పాకిస్తాను, ఫిలిప్పైనులు, సయాముల ప్రతినిధులును, ఇంగ్లండు, అమెరికా, ఆస్ట్రేలియాలనుండి ప్రేక్షకులును, అంతర్జాతీయ పౌరవైమానిక శాఖా ప్రతినిధులును వచ్చియుండిరి.

కర్నాటకకాంగ్రెస్ ప్రముఖ నాయకుడు ఆర్. ఆర్. దివాకర్, నూత్న రాష్ట్రపతి డా॥ పట్టాభిగారలు రాజ్యాంగపరిషత్ సభా భవనమునకు కలిసివెళ్లుచున్న దృశ్యము,

15 మాసాల స్వాతంత్ర్య పోరాటంలో తెలంగాణాప్రజల వీరోచితపాత్ర

హైద్రాబాద్‌ఆంధ్రరాష్ట్రకాంగ్రెస్ కార్యవర్గసమీక్ష

హైదరాబాద్, నవంబర్ 8: హైదరాబాద్ ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం నేడిచ్చట సర్దార్ జమలాపురం కేశవరావుగారి అధ్యక్షతను జరిగెను. కరీంనగరంజిల్లా సభ్యుడు కె. వి. నరసింగరావుగారు తప్ప మిగతాసభ్యులందరును, ప్రత్యేకం ఆహ్వానింపబడిన వారును హాజరైరి.

సర్దార్ కేశవరావుగారు పాల్వంచ తాలూకాలో 5 రోజులు పర్యటన చేసి నిన్న సాయంత్రము వచ్చిరి. కార్యవర్గ సమావేశము జరుగుచుండుటవల్ల వీరు స్వామిజీతో నల్గొండజిల్లా పర్యటన చేయుట లేదు.

సమావేశములో మొదట, కార్యదర్శి టి. హయగ్రీవాచారిగారు తెలంగాణాలో జరిగిన ప్రజా ఉద్యమపునివేదిక సమర్పించిరి.

నివేదిక ఇట్లున్నది. తెలంగాణాలో జరిగిన సత్యాగ్రహోద్యమములో 8 వేలమంది అరెస్టుఅయిరి. 4 లక్షల తాటిచెట్లుమొదలైనవి కొట్టివేయబడినవి. 8 వేలమంది ఆంధ్రవిద్యార్థులు విద్యాలయములను బహిష్కరించిరి. 850 మంది ఆంధ్ర న్యాయవాదులు ప్రాక్టీసు నిలిపివేసిరి. 4500 మంది గ్రామోద్యోగులు ఉద్యోగములకు రాజీనామాలిచ్చిరి. ఇరవయ్యి గ్రామముల కొకగ్రామమున గ్రామ రక్షణదళము లేర్పాటు చేయబడినవి. ఆంధ్రసరిహద్దు పొడవునా 34 చోట్ల సంస్థానకాంగ్రెస్ శిబిరములు నెలకొల్పబడినవి. ఈ శిబిరములలో 4500 మంది వలంటీర్లకు శిక్షణఇవ్వబడింది. వీరిలో 200 మందికి ఉన్నత శిక్షణఇవ్వ

[4 పేజీ చూడుడు]

బెర్లిన్ సమస్య

ట్రిగ్వీలీ రాజీయత్నం

పారిస్, నవంబరు 9: బెర్లినుపై ప్రాచ్య పాశ్చాత్యుల మధ్య ఏర్పడిన తగాదాను పరిష్కరించుటకు ఐక్యరాజ్యసమితికార్యదర్శి ట్రిగ్వీలీ ఆఖరిసారి ప్రయత్నంచేసి చూస్తాడని, తెలుస్తున్నది; ట్రిగ్వీలీ ఈ ప్రయత్నానికి తనంతట తానుస్వతంత్రంగా పూనుకొన్నాడు. ఐక్యరాజ్యసమితి కార్యాలయ నిపుణులు కరెన్సీ సమస్యను పరిష్కరించుటకు ప్లాను తయారుచేసి, జర్మనీలోని ప్రాచ్యపాశ్చాత్య అధికారులకు దానిని ఆమోదార్థం సమర్పించెదరు. ఈ ప్లానుకు ఉభయపక్షములు ఆమోదించినట్లయితే దిగ్బంధమును తొలగించుట, కొత్త కరెన్సీని ప్రవేశపెట్టుట, ఈ రెండు పనులను ఏకసమయంలోనే నిర్వర్తించడానికి అవకాశం ఏర్పడుతుందట. బెర్లినుకు సంబంధించి తాను ఎవరితోను రాయబారములు జరుపుట లేదనీ, అయితే బెర్లిన్ ప్రస్తుత పరిస్థితిని తాను కూలంకషంగా అవగాహన చేసుకోడానికి మాత్రం ప్రయత్నించుచున్నాననీ ట్రిగ్వీలీ వెల్లడించెను.

కాంగ్రెస్ వాదులపై చర్యయెడ విమర్శ

హైదరాబాద్, నవంబరు 10: హైదరాబాదు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గమువారు నిన్నటి సమావేశములో, సంస్థాన కాంగ్రెస్ కార్యవర్గము, కాంగ్రెస్ నూతన వ్యవస్థీకరణ విషయమై ఇటీవల చేసిన తీర్మానముపై తీవ్రచర్చ జరిగెను. ఆ తీర్మానమే తుదినిర్ణయము కాజాలదనీ, ప్రస్తుత నిబంధనావళిప్రకారం హైదరాబాదు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘము ఆమోదము బడయకుండ ఆ తీర్మానమును అమలుజరుపుట క్రమవిరుద్ధమన్నఅభిప్రాయము ప్రబలముగ నున్నది. పోరాటములో పాల్గొనక పోవుట, సభ్యులపై చర్యతీసుకొనుటకు తగు కారణము కాజాలదనీ, పోరాటమును ప్రతికూలించిన వారి మైననే చర్య తీసికొనుట సబబని వారు అభిప్రాయపడుచున్నారు. కాంగ్రెస్‌నుంచి తొలగింపబడనున్న 200 మంది ప్రతినిధులు, 40 మంది హై. ఆం. రా. కాం. సంఘ సభ్యులలో చాలామంది ఆంధ్రులని తెలియుచున్నది.

కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

న్యూఢిల్లీ, నవం 9: కాంగ్రెసు కార్యవర్గం ఢిల్లీలో డా॥ రాజేంద్రప్రసాద్ ఇంట్లో నవంబరు 12 వ తేదీ ప్రాతఃన 8గం. 30 ని కు సమావేశమగును. సమావేశం నవంబరు 18 వ తేదీ వరకూ జరుగవచ్చును.

ముందు కార్యక్రమం కేంద్రప్రభుత్వ సమాధానంపై ఆధారపడివుంటుంది

రామపాదసాగర్‌పై ఢిల్లీలో జరిగిన చర్చ: రివెన్యూమంత్రి వెంకటరావుగారి అభిప్రాయం

చెన్నపట్నం, నవంబర్ 9: మద్రాసు ప్రభుత్వంముందు గైకొనవలసిన చర్య కేంద్రప్రభుత్వ సమాధానముపై ఆధారపడి ఉండుననియు, దేశములో పలుచోట్ల ప్రాజెక్టులు నిర్మించు ఆవశ్యకత ఉన్నందున ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం వారి వద్ద ప్రాజెక్టుల నిర్మాణానికి యిచ్చే మొత్తం పరిమితమై ఉన్నదనియు, మద్రాసు ప్రభుత్వ ప్రతినిధులు మటుకు గట్టిగా మద్రాసు అవసరములను వాదించిరనియు మద్రాసు ప్రభుత్వ రెవెన్యూ శాఖా మాత్యులు శ్రీ కళావెంకట్రావుగారు ఢిల్లీనుంచి వచ్చిన వెంటనే ఆంధ్రపత్రిక ప్రతినిధి సందర్శించగా చెప్పిరి. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిని ప్రత్యేకముగా చూచి దీని ఆవశ్యకతను చెప్పితిమనిరి.

శ్రీ కళావెంకట్రావుగారిట్లు చెప్పిరి: రామపాదసాగరం ఇన్వెస్టిగేషన్ అంతా పూర్తి అయినది. స్వల్ప విషయాలకు సంబంధించిన ఎస్టిమేట్లుకూడా తయారైనవి. ఇటుల తయారైన నివేదికను వివరములను కేంద్రప్రభుత్వంవారికి సమర్పించుట యేగాక ఈ ప్రాజెక్టునుత్వరలో ప్రారంభించుఏర్పాట్లు చెయ్యవలసిందిగా మేముకోరితిమి. ప్రాజెక్టు సాధ్యమనిన్నీ కట్టవలసిన ఆవశ్యకతను గుర్తించితిమనిన్నీ కేంద్ర ప్రభుత్వంవారు అంగీకరించిరి. ప్రస్తుతము కేంద్రప్రభుత్వంవద్ద ఇర్రిగేషను ప్రాజెక్టులకోసం అప్పుగాఇచ్చే మొత్తం పరిమితమై ఉన్నదనియు, దేశములో పలుప్రదేశములలో ప్రాజెక్టులు ప్రారంభించవలసిన ఆవశ్యకత ఉన్నదనియు అందువలన ఏ ప్రాజెక్టునకు ఏ సంవత్సరములో ఎంతసొమ్ము ఖర్చులకుగాను అప్పుఇచ్చుటకు వీలునో కేంద్ర ప్రభుత్వ పరిశీలన సంఘంవారు నవంబరు 3 వ వారము సమావేశమై నిర్ణయించి తిరుగ తెలిపెదమనియు చెప్పిరి. ఇంతవరకు ఈ ప్రాజెక్టును విచారణ సందర్భంలో మద్రాసు ప్రభుత్వం 50 లక్షల రూ॥లు ఖర్చుపెట్టినది. అందువల్ల పని త్వరలో ప్రారంభించునట్లు చెయ్యవలసినదిగా గట్టిగా నొక్కి చెప్పితిమి. కేంద్ర ప్రభుత్వంయొక్క జవాబువచ్చినపిమ్మట అవలంబించవలసిన కార్యక్రమమునుగూర్చి మద్రాసుప్రభుత్వంవారు నిర్ణయించెదరు.

బెజవాడరేడియోస్టేషన్

చెన్నపట్నం, నవంబరు 10: బెజవాడ రేడియోస్టేషను ప్రారంభోత్సవమును మద్రాసు ప్రధాని శ్రీ మందూరు పెద్దరామస్వామి రెడ్డిగారు డిశంబరు 1వ తేదీన జరిపెదరు.

బెజవాడ రేడియోస్టేషను 357 మీటరులపై ప్రసారం జరుగును. అనగా 840 కిలో సైకిల్సు.

"తేజ్" పత్రిక రజతోత్సవమునకు హాజరైన భారతప్రధాని నెహ్రూ, పురుషోత్తమదాస టాండన్, నూత్నరాష్ట్రపతి డా॥ పట్టాభి, ఎడిటర్ దేశబంధు గుప్తగారలు.

ప్రకటన

హిందూ 5-11-1948 తేదీ పత్రికలో, సిలోను, బర్మా, అనుమతింపబడిన తదితర మార్పాచ్య దేశములకు, ఉల్లిగడ్డలు, వెల్లుల్లి, మిర్చి ఎగుమతులగురించి 28-10-1948 తేదీగల న్యూఢిల్లీ, ఇండియా గవర్నమెంటు, ఆహార మంత్రిత్వముశాఖ ప్రకటన యొకటి చేయబడినది. అందు "ప్రత్తివారు" అను తరగతులక్రింద చేరు దరఖాస్తుదారులందరు సదరు ప్రకటనలోని పదవ దానిని గమనింప వలసినదిగా కోరబడుచున్నారు. అవసరమైన డాక్యుమెంట్లతో సహా దరఖాస్తులు మద్రాసు చేపాకులోని సివిల్ సప్లయిస్ కమీషనరు గారికి 25-11-48 లోగా చేరునట్లు పంప వలసినదిగా వారికి తెలియపరచబడినది.

ఎన్. ఎస్. మణి,
సివిల్ సప్లయిస్ కమీషనరు సెక్రటరి,
చేపాక్, మద్రాసు.

గ్రామ సౌభాగ్య సేవక సంఘం

గవర్నరుగారి సమక్షమున రాజమండ్రిలో సభ

మదరాసు, నవంబరు 9: శ్రీ వెన్నేటి సత్యనారాయణగారు యిట్లు వ్రాయుచున్నారు:-

ఆంధ్రదేశములోని గ్రామ పునరుద్ధరణ కార్యములు జరుపుచున్న వివిధసంస్థలు అన్యోన్య సహకారంతో పనిచేసి, ఒక ఫెడరేషనుగ ఏర్పడుటనుగూర్చి ఆలోచించుటకు గ్రామసేవా ప్రచారకులందరి సభ రాజమండ్రిలో డిశంబరు 16, 17 తేదీలందు జరుప నిశ్చయించబడెను. గౌ॥ ఎస్. గురుపాదంగారు, గ్రామశాఖమంత్రి ప్రారంభోత్సవం జరిపెదరు. 17వ తేదీ 3 గ. గవర్నరుగారు సభలో పాల్గొందురు. లలితకళలు స్త్రీల చేతిపనుల ప్రదర్శనం గవర్నరుపతి భవనగర మహారాణిగారు ఆనాడే జరిపెదరు.

గ్రామాభివృద్ధి కార్యములందు రాజకీయ బాధితులను నియమించుట, వారికి సౌకర్యాలు ఎక్కువచేసి హోదా పెంచుట, ప్రభుత్వంవారి సహాయం బడయుట, జాతీయోత్సవములు జరుపుట, గ్రంథాలయములు వయోజనవిద్య మున్నగువాటిగూర్చి చర్చలు ఉపన్యాసములు జరుగును. పాల్గొన దలచిన వారంతా ముందుగ తెలియజేసిన, ఆహ్వాన సంఘ కార్యదర్శికి ముందుగ వ్రాసిన బస భోజనం వసతులు ఏర్పాటు చేయబడును.

ఎస్టేట్లభూమి సర్వేకు కొత్త పరికరం

చెన్నపట్నం, నవంబరు 7: చెన్నరాష్ట్రంలోని జమీందారీ ఎస్టేట్లలో ఇంకనూ సర్వే కావలసిన 20,000 చతురపు మైళ్ళ భూమిని ఒక కొత్త పరికరముతో సర్వే చేయుటకు మద్రాసు ప్రభుత్వం యత్నించుచున్నట్లు గ్లోబ్ విశేషరి వ్రాయుచున్నాడు. ఇదివరలో విమానం సహాయంతో సర్వే చేయవలెనని మద్రాసు ప్రభుత్వం ఆలోచించినదట. కాని ఆ అభిప్రాయమును ఇప్పుడు విడిచిపెట్టినది. ఆస్ట్రేలియాలో కల్నల్ కో కనిపెట్టిన ఈ యంత్రాన్ని ప్రయోగం నిమిత్తం ఒకటి కొనుటకు ప్రభుత్వం ఆర్డరు ఇచ్చింది. ఈ యంత్రములో థియోడలైట్ సహాయము లేకుండా, ప్రయాణము చేయుచూ సర్వే చేయుటకు వీలగును. అయితే ప్రయోగ ఫలితం తెలిసినప్పుడు గాని మద్రాసు ప్రభుత్వం ఈ భూములను ఎట్లు సర్వే చేయగలరో నిశ్చయించరని తెలియుచున్నది.

ఎరువు అభివృద్ధి సంఘం

మదరాసు ప్రభుత్వంవారు రాష్ట్రీయ కంపోస్టు అభివృద్ధిసంఘము నొకదాన్ని స్థాపించిరి. దీనికి వ్యవసాయశాఖ మంత్రి అధ్యక్షులు, ఆరోగ్యశాఖ డైరెక్టరు, స్థానిక సంస్థల ఇనస్పెక్టరు, వ్యవసాయశాఖ డైరెక్టరు, ప్రభుత్వం అభివృద్ధిశాఖ కార్యదర్శి, మోటారు ట్రాన్సుపోర్టు కంట్రోలరు, ప్రావిన్షియలు, ఫిర్కా దేవలపుమెంటు ఆఫీసరు, మునిసిపాలిటీలతరపున ఒక కమిషనరు ఒక అధికారేతర వ్యవసాయదారు, ఒక శాస్త్రజ్ఞుడగు ఉద్యోగి 11 గురు సభ్యులుగ నుందురు.

పూర్ణమైన ధాన్యసేకరణ

1948 అక్టోబరుతో అంతమయ్యే సాలున ఎగుమతి నిమిత్తం నిర్ణయింపబడిన ధాన్యసేకరణలో 100-కి 90 పాళ్లు సేకరించబడినదని అధికారల లెఖ్ఖలు తెలుపుచున్నవి. 6,68,000 టన్నులు సేకరించవలసి ఉండగా 5,94,428 టన్నులు సేకరించబడెను. తంజావూరు జిల్లా 2 లక్షలు టన్నులకు 2,14,260 టన్నులు (107%), నెల్లూరుజిల్లా 15,000 టన్నులకు 14,109 టన్నులు (94%) గుంటూరుజిల్లా 25,006 టన్నులకు 25,000 టన్నులు, (100%) కృష్ణాజిల్లా 1,40,000 లకు 1,16,429 టన్నులు (88%), ప. గోదావరి 2,00,000 టన్నులకు 1,61,903 టన్నులు (81%) తూర్పుగోదావరి 78,000 టన్నులకు 62,651 టన్నులు (80%) సేకరించబడెను.

అరబులకు ఉద్వాసన

ఒరంగల్లు, నవంబరు 6: మొన్న నిన్న వరంగల్ హనుమకొండలలోని సుమారు 400మంది అరబ్బులను సైనిక బందోబస్తుతో హైదరాబాదు తీసుకొనివెళ్లి అక్కడనుండి వారిదేశములకు పంపివేసెదరని తెలియుచున్నది.

కిసాన్ దినోత్సవము

చెన్నపట్నం, నవంబరు 9: సోషలిస్టు పార్టీ కార్యాలయమునుండి వెలువడిన ఒక ప్రకటనలో, నవంబరు 14 నాడు ప్రజలు కిసాన్ దినోత్సవమును జరుపవలెనని కోరబడుచున్నది. ఆ నాడు ఉదయము ప్రభాతభేరీలు, సాయంత్రం శాంతియుతముగా, చట్టబద్ధమైన బహిరంగసభలను జరిపి, రైతుకు భూమిపైన, సంఘములోను ఉండవలసిన హక్కులనుగురించి, పత్యాలు వివరింపవలెనని ప్రకటన తెల్పుచున్నది.

అంగళ్ల చట్టము

జిల్లాలలో అమలు: శ్రీ సీతారామరెడ్డి హామీ

చెన్నపట్నం, నవంబరు 9: "జిల్లాలలో అంగళ్లచట్టమును సరిగా అమలు జరుపుటకు రెండు మూడు వారములలో ఇన్‌స్పెక్టర్లను నియమింప నున్నాము. చట్టముద్వారా అంగళ్లలో పనిచేయువారికి లభించు సౌకర్యములను పనివారు అనుభవించుటకు అవసరమయిన కార్యములను చేయుచున్నాము" అని పారిశ్రామిక, కార్మిక మంత్రి శ్రీ సీతారామరెడ్డి నిన్న గోఖలే హాలులో జరిగిన వర్తకసంస్థల ఉద్యోగుల సంవత్సర సమావేశములో ప్రసంగించుచూ చెప్పిరి.

శ్రీ వి. చక్కరయ్య చెట్టియార్, పనివారందరును ఈసంఘములో చేరి ఐకమత్యముతో ప్రవర్తింపవలెనని ఉద్బోధించిరి.

శ్రీ సీతారామరెడ్డి మాట్లాడుచూ పనివారు యజమానులు కలిసిమెలిసి యుండవలెనని, పనివారు మర్యాదగా ప్రవర్తించుట చాలముఖ్యమని ఉపన్యసించిరి.

తర్వాత వర్తకసంస్థల ఉద్యోగులు, జీవనభృతిని నిర్ణయింపవలెనని, కార్మిక నాయకులను జైళ్లనుంచి విడుదల చేయవలెనని ప్రభుత్వమును కోరుచూ తీర్మానించిరి.

రాష్ట్రమునకు మిల్లుగుడ్డ కోటా

చెన్నపట్నం, నవంబరు 9: బరోడా నుంచి అదనముగా 500 బేళ్ల మిల్లుగుడ్డ చెన్నరాష్ట్రమునకు దిగుమతిచేయ నిర్ణయింపబడుటతో, పూర్వ నిర్ణయప్రకారము నవంబరు కోటా 12600 బేళ్లుగాక, ఇప్పుడు 13100 బేళ్లు లభించుచున్నది.

హిందీ పికెటింగు అరెస్టు

మదరాసు, నవంబరు 9: హిందీ ప్రతిఘాలుగు ఒక స్త్రీ, 4గురు పురుషులు నేడు పగడాల వీధి నుండి కలిసి ఊరేగింపుగా పోవుచుండగ, పోలీసు నిషేధాజ్ఞను ఉల్లంఘించి నందుకు పోలీసువారు అరెస్టుచేసి, వార్తు బీచి పోలీసు స్టేషనులో నుంచి, భోజనం పెట్టి, తరువాత విడచిరి.

కూలీలకు ప్రమాదం

అడయారుచేరువ గాంధినగరులో బ్రిడ్జి యినేజి కాల్వనుండి ఇనుము జల్లిలాగే పనికి ప్రక్కనున్న మట్టిగోడపడి టి. వెంకటస్వామిఅను కూలివాడు వెంటనే చనిపోయెను. మరియిద్దరు గాయపడి రాయపేట ఆస్పత్రిలో చేర్చబడెను.

లారీ ప్రమాదం

సోమవారం సాయంకాలం మీనంబాకం ఏరోడ్రోమువద్ద పోస్టు ఇలాఖా లారీ ఒక పాదచారిని తప్పించబోయి, ప్రక్కనున్న కర్ర సరంబీకి డీకొని బోర్లబడెను. అందున్న 15 మందిలో యిద్దరికి తీవ్రమయిన గాయములయి ఆస్పత్రిలో చేరిరి. ఇందువల్ల విమాన టపా ఆలశ్యమయింది.

కల్తీ కేసులు

మదరాసులో గతవారం ఆహార పదార్థల కల్తీ కేసులు 11 లో ముద్దాయిలవద్ద 420 జరిమానాలు వసూలయ్యెను.

పంట్ల నృత్యాలు

చెన్నరాష్ట్రంలోని 47 ప్రభుత్వ వ్యవసాయ ఫారములలోను పంట్ల వృక్షాలను, పరిశోధనలకు పెట్టడానికి ప్రభుత్వం వారు ఆలోచిస్తున్నారు. ఇప్పుడు ఉన్న పంట్ల పరిశోధనలకుతోడు మరి 5 చోట్ల పంట్ల పరిశోధనాలయములు ప్రారంభించబడును.

ఎలెక్ట్రో కల్చర్ వ్యవసాయం

తిరువళ్ళూరువద్ద తిరుకుప్పంలో ఎలెక్ట్రోకల్చర్ ద్వారా వ్యవసాయం సాగించుటకు ఏర్పాట్లుచేసి శ్రీనివాసరావుగారి ఆజ్ఞాయిషీన పరిశోధనను నడపుటకు ప్రభుత్వంవారు నిశ్చయించిరి. విద్యుత్ ప్రసాద్ సీడిలోకి చేసినందున 100 30 వంతులు పంట పెంచవచ్చునని అంచెనా వేయబడుచున్నది.

రామపాదసాగరమునకు పబ్లిక్ వర్క్సు మంత్రి ప్రయాణం

రామపాద సాగరం, భద్రాచలం, మున్నగు ప్రాంతములు చూచివచ్చుటకు మద్రాసు పబ్లిక్ వర్క్సు మంత్రి ఎం. భక్తవత్సలం గారు నవంబరు 19 వ తేదీన బయలుదేరి 25 కు మద్రాసు చేరెదరు.

కీ॥ శే॥ యన్. గోపాలయ్యర్

చెన్నపట్నం, నవంబరు 8: పచ్చయప్ప కాలేజి హైస్కూలులో సుమారు 30 సంవత్సరములకాలము చాలా సామర్థ్యముతో విశ్వాసముకలిగి ఉపాధ్యాయులుగా పనిచేసిన శ్రీ యస్. గోపాలయ్యర్ గారు (63 సం॥ వయస్సు) 31-10-48 తేదీన దివంగతులైరి. వారు 8 సం. క్రిందట ఉపాధ్యాయ పదవినుండి విరమించినారు. నేడు సమాచారము తెలియవచ్చినతోడనే గౌరవసూచకముగా పాఠశాల మూయబడెను. ఉపాధ్యాయులందరు సమావేశమై వారి ఆత్మకు శాంతి కలుగుగాక యని తీర్మానించి వారి కుటుంబమునకు సానుభూతి తెలిపిరి.

సంగమేశ్వరం

సర్వేకు హైద్రాబాద్ అనుమతి

మద్రాసు, నవంబరు 9: సంగమేశ్వరం ప్రాజెక్టు పరిశోధనకు ఇప్పుడు మూడు జాలును డివిజనులు పనిచేయు చున్నవి. ఇదివరకు హైద్రాబాదు ప్రభుత్వంవారిపై పునర్విమర్శకు నిరాకరించి యుండినందున విమానముద్వారా సర్వేజరిగియుండెను. ఇప్పటి ప్రభుత్వం సర్వేకు అనుమతి ఇచ్చుచూ మద్రాసు ప్రభుత్వమునకు వ్రాసినటుల తెలియుచున్నది. ఈ ప్రాజెక్టుకు 78కోట్లు ఖర్చగుననియు, 25 లక్షల ఎకరాలు సాగు అగుననియు అంచనాలు వేసిరి. ఏడాదిలో ఇన్వెస్టిగేషను ముగియుననియు, శంకుస్థాపన చేశాక 7 ఏండ్లలో ప్రాజెక్టు ముగించవచ్చునని ఇంజనీర్లు చెప్పచున్నారు.

సంగమేశ్వరం ప్రాజెక్టు వచ్చినచో చెన్నపట్నమునకు మంచినీటి ఎద్దడికూడా తీరగలదు.

1949 గవర్నమెంటు సెలవలు

మద్రాసు ప్రభుత్వంవారు ఆదివారాలు జనవరి 1-వ తేదీ, ఏప్రిల్ 15-వ తేదీ (గుడ్ ఫ్రైడే) లకు తోడు ఈ క్రింది సెలవలు 1949 సంవత్సరమునకు ప్రకటించిరి. వైకుంఠ ఏకాదశి సోమవారం జనవరి 10, మిలాడినబి జనవరి 12 బుధవారం; భోగి జనవరి 13, గురువారం, సంక్రాంతి జనవరి 14 శుక్రవారం, శనివారం 15 జనవరి, కనుమ. ఫిబ్రవరి 25 మహాశివరాత్రి బుధవారం మార్చి 30, తెలుగు సంవత్సరాది బుధవారం, ఏప్రిల్ 13 తమిళ సంవత్సరాది. చంద్రగ్రహణం, శుక్రవారం. జూన్ 10. రాజాగారి జన్మదినోత్సవం శుక్రవారం జూలై 1-వ తేదీ బ్యాంకులకు అర్ధ సంవత్సరం లెఖ్ఖలతనిఖీ. గురువారం జూలై 28, రంజాన్. మంగళవారం ఆగస్టు 9-వ తేదీ శ్రావణపౌర్ణమి; 15 ఆగస్టు సోమవారం స్వాతంత్ర్యోత్సవం. గురువారం ఆగస్టు 18 శ్రీజయంతి; ఆగస్టు 27 శనివారం వినాయక చతుర్థి; సెప్టెంబరు 22 గురువారం మహాళయ అమావాస్య, సెప్టెంబరు 29 గురువారం 30, సెప్టెంబరు శుక్రవారం, 1 అక్టోబరు ఆయుధపూజ, మంగళవారం అక్టోబరు 4-వ తేదీ శుక్రవారం బక్రీద్; అక్టోబరు 7-వ తేదీ శుక్రవారం చంద్రగ్రహణం. దీపావళి గురువారం 20 అక్టోబరు; బుధవారం నవంబరు 2 మొహరం, 26 డిసెంబరు క్రిస్‌మస్, డిసెంబరు 30 శుక్రవారం వైకుంఠ ఏకాదశి; 31 శనివారం బ్యాంకుల సెలవు. పెనల్టి మేట్ శనివారాలుకూడా సెలవలు ఉండును.

"డిల్లీ" నౌక దర్శనం

మదరాసు రేవులో దిగిన యుద్ధనౌక "డిల్లీ" దర్శనమునకై ప్రజలు శనివారం నుండి ఎండనక వాననక తీర్థప్రజవలె పోతున్నారు. ఇంతవరకు అనేక వేలమంది స్త్రీపురుషులు చూచియున్నారు. కాని చూడలేక వచ్చినవారి సంఖ్యయే వారికన్న ఎక్కువగానుంది. హార్బరులో స్టేషనువద్దనుండి, వెలుపల గేటునుండి బీచి స్టేషనువరకు బారులుదీర్చి జనం ఉదయం నుండి వేచియుండగా, పోలీసువారు తగిన బందోబస్తుచేసి, ట్రాఫిక్కు డిలేకుండ చూస్తున్నారు. ఇంతలో ట్రాఫిక్ మోటారువచ్చి, "టయిముయిపోయింది, తిరిగి రేపురండి" అని చెప్పేసరికి, బయట పూర్తనుండి వచ్చిన జనంగూడ నిరాశచెంది పోవలసివస్తున్నది. అధికారులు ఏర్పరచిన ఘంటలలో వారొసంగిన ప్రత్యేకాహ్వానాలు పొందినవారు చూచుటకే సరిపోవుచున్నది. జనబాహుళ్యం చూచుటకు వారేర్పరచిన రెండురోజులు చాలవేమ.

ఢిల్లీ యుద్ధనౌక చెన్నపట్నం నుంచి విశాఖపట్నం వెడుతుంది. 9వ తేదీన మద్రాసు పబ్లిక్‌వర్క్సుమంత్రి నౌకను చూచిరి.

మేయరు విందు

నౌకాదళాధిపతి రియరు అడ్మిరలు హాలుగార్కి, హెచ్. ఐ. ఎం. ఎస్. డిల్లీ లోని ఉద్యోగులకు నావికులకు, మదరాసు మేయరు డా॥ యు. కృష్ణారావుగారు నిన్న సాయంకాలం వైలేడీసు గార్డెన్ లో విందుచేసిరి. మంత్రులు న్యాయమూర్తులు, పురప్రముఖులు సుమారు 500 మంది విందుకు పాల్గొనిరి. విందు జరిగినాక, మేయరు హాలుగార్ని అన్నిబల్లల వద్దకు తీసుకుపోయి అతిథుల పరిచయం గావించిరి. తరువాత, శ్రీమతి మాలిని పోలీసు ఇనస్పెక్టరుజనరలు సి. విజయరాఘవకుమార్తె భరతనాట్య ప్రదర్శనం జరిగెను.

రాత్రి రాజాజీహాలులో హాలుగారి గౌరవార్థం పౌరవిందు జరిగెను. అందు కుమారి కమల నృత్య ప్రదర్శనం జరిగెను. సన్మాన సంఘాధ్యక్షులు డి. ఆర్. వెంకటేశయ్యరు స్వాగతమొసంగిరి.

5 తేదీరాత్రి కానిమరహోటలులో డాన్సు కబారెటు గవర్నరు దంపతుల సమక్షమున, సయుక్తరాష్ట్రీయుల గౌరవార్థం జ్య 7.ను. క్లబువ్వాలాసతి వందనోపన్యాసము నొసంగెను.

'డిల్లీ' నౌక విశాఖపట్నం రాక

విశాఖపట్నం, నవంబరు 8: భారత నౌకా దళాగ్రగామి 'డిల్లీ' నౌక 11-వ తేదీన ఇచ్చటికి వచ్చును. 'కృష్ణ' 'సట్లెజ్' నౌకలుకూడ దీనితో వచ్చును. ఇచ్చట 5 రోజులుండి 16-వ కలకత్తా బయలుదేరును. నౌకను చూచుటకు ప్రజలకు సౌకర్యములు కలిగించబడునని విశాఖపట్నంలోని నౌకోద్యోగి జి. ఎస్. కపూర్ తెలిపెను. ఒరిస్సా గవర్నరు అసఫలీ 16-వ తేదీన ఇచ్చట ఈ నౌకను చూచును. భారత ప్రభుత్వ రక్షణ మంత్రిత్వశాఖ కార్యదర్శి హెచ్. ఎం. పటేల్ కూడ ఇచ్చట ఈ నౌకను చూసి, అందులో కలకత్తా ప్రయాణించును.

మదరాసు రేడియో

నవంబరు 12 శుక్రవారం

మదరాసు (2)

7-0 స్వాగతం. 7-10 తె. వార్తలు. 7-30 ఆర్. సరస్వతి రామమూర్తి. 8-0 ఇ. వార్తలు 8-30 ఎం. గోవిందస్వామి నాయుడు. వేణు. 12-30 ఎ. పి. కోమల పాట. 1-0 మాదక్ నిగచి 1-30 ఇ. వార్తలు. 2-5 తె. వార్తలు. 2-15 మేడూరి రాధాకృష్ణ పాట. 4-0 ఎం. ఎస్. చంద్రశేఖరయ్య పాట. 4-30 ఇ. వాద్యం 5-30 శారద, గోపాలు పాట. 6-0 ఇ. వార్తలు. 6-30 గ్రామస్తుల కార్యక్రమం బృందగీతం. "రిక్షావాలా" గోరాశాస్త్రి రచన. ఈ రోజులలో పండే కాయకూరలు ప్రసంగం. 'రంగమెల్లిపోతానే' విశేషాలేమిటి. కబుర్లు. 7-15 తె. వార్తలు. 7-30 మొహరంగూర్చి ఎస్. ఫకీరుద్దీనుగారి తెలుగు ప్రసంగం. 7-45 కన్నడప్రసంగం 8-0 అరవనాటకం 8-30 వి. గోవింద స్వామినాయకర్య ఫిడేలు. 9 0 ఇ. వార్తలు 9-15 విశ్వవిద్యాలయాలకు డా॥ ఎస్. రామచంద్రరావుగారి ప్రసంగం. 9-40 శ్రోతలు కోరినవి. 10-0 భద్రాచల రామదాసు కీర్తనలు (ప్రయాగ) ఇతరవేళలందు రికార్డులు.

తాడేపల్లిగూడెం తాలూకా హరిజన సేవకులు నవంబరు 3 న ఎస్. ఆర్. ఆత్రేయి గారి అధ్యక్షతను సమావేశమై డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు రాష్ట్రపతిగా ఎన్నిక అయినందుకు సంతోషము వెల్లడించుచు, హరిజన సేవకులకు వారు చేయూతనిచ్చెదరని ఆశించుచు తీర్మానించిరి.

గాంధి హత్యకేసు:

న్యాయమూర్తి ఆత్మచరణ్ ప్రశ్నలకు నథూరాం గాడ్సే సమాధానములు

న్యూఢిల్లీ, నవంబరు 9: "గాంధి మహాత్ముడు ప్రార్థనా ప్రదేశములోనికి అడుగు పెట్టి నాలుగైదు అంగలు వేయగానే నేను ఎగిరి ఆయనయెదుట నిలబడితిని. వారెవ్వరికి గాయములు తగలకుండుటకుగాను ఆయన యెదుటనిలబడి కాల్చుట నా ఉద్దేశ్యమై యుండెను. చేతిలో పిస్టోలు పుచ్చుకొన్న నేను ఆయనయెదుట నమస్కార పూర్వకముగా తలవంచితిని.' ఆయనపై రెండుసార్లు కాల్చితినని తలచెదను. మూడు సార్లు కాల్చినట్లు తరువాత నాకు తెలిసెను. అటుతరువాత నేను ఉద్రిక్తుడనై 'పోలీసులారా, పోలీసులారా రండు' అని కేకవేసితిని. అంతట చాలామంది నన్ను పట్టుకొనిరి. తరువాత నన్ను పోలీసు స్టేషనుకు తీసికొనివెళ్లిరి." అని స్పెషల్ జడ్జి ఆత్మాచరణ్ గారు 5 గంటలు వేసిన ప్రశ్నలకు సమాధానమొసంగుచు నాథురామ్ గాడ్సే చెప్పెను.

జనవరి 15 వ తేదీ ఉదయము గాడ్సే ఆప్టే, కిర్కేరు, మదన్‌లాల్, బడ్గేలతో కలిసి దీక్షిత్ మహారాజు యింటికి వెళ్లిరని అచ్చట తను సంచివిప్పి దానియందలి ఆయుధములను కనబరచగా వాని నుపయోగించు విధమును దీక్షిత్ మహారాజు మాకు

ఆఖరు ప్రయత్నము. ఈ పనిని మనము పూర్తిచేయవలెను. ఆయుధములను సరిగా అమర్చినట్లు చూడవలసినది" అని చెప్పితి వని సాక్ష్యములో నున్నది. నీవు యేమి చెప్పెదవు.

స: ఇది అబద్ధము. బాడ్గే జనవరి 20 తేదీన నా గదికి వచ్చెను. అప్పుడు నాకు తలనొప్పిగా నుండెను. బాడ్గే ఆప్టే లు, బిర్లాభవనమునకు వెళ్లు విషయమై ప్రస్తావింప నారంభించిరి. బయటికి వెళ్లవలసిన దని, శిరోవేదనతో బాధపడుచున్న నన్ను తొందరచేయవద్దని వారితో చెప్పితిని.

ఆయుధములను ప్రేలు ద్రవ్యములను పంచుకొను విషయమై తమలో చర్చ జరిగినమాట, బిర్లా భవనమునందలి ప్రార్థనా స్థలములో గాడ్సే, ఆప్టేలు సంజ్ఞ చేయవలెనని, మదన్‌లాల్ గన్‌కాటన్ స్లాబును పేల్చవలెనని ఒప్పందము జరిగిన మాట ఇందువలన కలుగు సంక్షోభములో తక్కిన వారు మహాత్మునిపై కాల్చవలెనని, చేతి బాంబు విసరవలెనని ఒప్పందము జరిగిన మాట వాస్తము కాదని గాడ్సే చెప్పెను: ఫొటోగ్రాఫర్ భవనమున బాడ్గే చోటురామ్ గది ప్రవేశించి కిటికీ ద్వారా మహాత్మగాంధి

మహాత్మునిపై కాల్పులు

మయూర్భంజిలో కేంద్రపరిపాలన

అధికార స్వీకారము

బారిపాడా, నవంబరు 9: మయూర్భంజి సంస్థానము ఇండియా డొమినియనులో చేరినది. ఆ సంస్థానమునకు స్పెషలు కమిషనరుగా నియోగించబడిన డి. వి. రేగే నేడు మయూర్భంజి పరిపాలన తన స్వాధీనము చేసికొనెను. కేంద్ర రిజర్వుపోలీసుల పెరేడు (విలసనముల) అనంతరము రేగే డొమినియను జెండా ఎగురవేసెను. ఈ ప్రదర్శనమును చూచుటకు చేరిన గుంపులతోబాటు రాజకుటుంబమువారు కూడా ఉండిరి. ఈ సందర్భములో ఉపన్యసించుచు, మయూర్భంజి ఏ రాష్ట్రముతో చేరునది యను నిర్ణయ మగునరకును అది కేంద్రప్రభుత్వ పరిపాలనక్రింద ఉండుననియు, ప్రజా క్షేమముకొరకు ఇదివరలో మహారాజు

హైద్రాబాదు సంస్థానంలో హిందూ ముస్లింవర్గముల సంపూర్ణ సఖ్యత

నవాబ్ మోయిన్‌జంగ్ అసత్యప్రచారమును ఖండించుచూ మిలిటరీ గవర్నర్ ప్రకటన

హైదరాబాద్, నవంబరు 9: హైదరాబాద్ మిలిటరీ గవర్నరు మేజర్ జనరల్ చౌదరీగారు అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరితో ప్రసంగించుచు హైదరాబాద్ ముస్లింలపై అత్యాచారములు జరుపబడుచున్నవని మొయిన్ నవాజ్ జంగ్ అదిరులు చేయుచున్న ప్రచారం పూర్తిగా అబద్ధములతో కూడుకొన్నదని చెప్పిరి.

తాను సంస్థాన జిల్లాలలో యిటీవల పర్యటించినప్పుడు అక్కడి సంగతి సందర్భములు విచారించినాననీ, హిందువులు ముస్లింలు సఖ్యతతో సోదరులమాదిరిగా

సంస్థాన బ్యాంకు నికర లాభాలు

కల్లు అంగళ్ల మూసివేత

ఎన్. జి. రంగ 49-వ జన్మదినోత్సవములు

అఖిలభారత కాంగ్రెసు కార్యవర్గసభ్యుడు, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎన్. జి. రంగ (గోగినేని రంగనాయకులు) గారి 49-వ జన్మదినోత్సవము నవంబరు 7 వ తేదీన రాష్ట్రంలో పలుచోట్ల సమధికోత్సాహముతో జరుపబడెను.

బొబ్బిలి సంస్థానమునందలి సంగరాయపురంలో పి. పుండరీకాక్షాచారిగారి అధ్యక్షతను సభజరిగెను. అంతకుముందు మంగళవాద్యములతో ఊరేగింపు జరిగెను.

చికాకోల్‌లో పట్టణ కాంగ్రెస్ వారి యాజమాన్యమున, కన్నేపల్లి మార్కండేయ శర్మగారి అధ్యక్షతను సభజరిగెను. కొత్తపల్లి పున్నయ్య, త్రిపురాన రాఘవదాసు, ఈ రంగనాథరావుగార్లు రైతుమాలీ ప్రజారాజ్యమును సరించి, రంగాగారిని గురించి ఉపన్యసించిరి.

పెద్దాపురంలో యువజన కాంగ్రెస్, తాలూకా రైతుకాంగ్రెస్ సంఘముల యాజమాన్యమున గోకిన చంద్రరావుగారి అధ్యక్షతను సభజరిగెను. చల్లా అప్పారావు అల్లక చినవీరభద్రంగార్లు రంగాగారు రైతు చేనేత, మహిళ, యువజన శాఖలనిర్మించి కాంగ్రెసును బలపరచిన వైనమును వివరించిరి.

తాడేపల్లిగూడెంలో పట్టణకాంగ్రెస్ యాజమాన్యమున యద్దనపూడి వెంకటరత్నంగారి అధ్యక్షతను సభ

మదరాసు ధరలు

మదరాసు, నవంబరు 10:

వేరుసెనగ: (582 పా 1-కి ఎక్సు కోస్టాగిడ్డంగులు) సెషిన్ (సేల్సుటాక్సుతో సహా) బజారు(పాతది) రు. 148-0-0

అఫీసుదర్ద రు.

వేరుసెనగనూనె: ఎక్సుసెల్లర్ (టూల్‌కోల్) (సేల్సుటాక్సుతోసహా) రు 307-0-0 (గ్యారంటీ)

ఆముదం బజారుడెలివరీ ఎక్సుసెల్లర్ నగ్ ఇంగ్లీషుకాండీ 500 పౌనులు గుంది రు. 330, 335-0-0

కొబ్బరినూనె (39 పౌను గల డబ్బా) రు. 31-12-9

బంగారు-వెండి చేటి మధ్యాహ్నం 1 గంటకు పసరను 1-కి ఎడ్వర్డు బొమ్మ సేల్సుటాక్సుతో సహాదు 16 2 0 పెట్టు బంగారు తులం 113.6 0 మాసబంగారు 112 0.0. ...100.8 (...) 176 0.0 వెండి తులం 1- 8 0.

పంచదార

"కొన్ప్యూరు" (2 అందరు) రు. 107-8-9 108.8-9

న్యూయార్కు దూది

న్యూయార్కు, నవంబరు 9:

డిశంబరు 31.45/31.45 మార్చి 31.47/31.47 మే 31.28/31.28 జూలై 31.41/30.45 అక్టోబరు 28.74 28.75 డిశంబరు 28.57/నా. మార్చి 28.36/నా, నా.

మిడ్లింగ్	పొజరు	31.95
డిశంబరు	(గరిష్టధర)	31.48
	(కనిష్టధర)	31.38

డిసెంబరు వాయిదా ధరలు

నేటి ప్రారంభం	జల	31.47
నిన్న		31.35
ముగింపు	జల	31.45
నిన్న		31.43

డిస్పోజల్సు

1948-వ సంవత్సరము నవంబరు నెలకు వేలం ప్రోగ్రాము దిగువ చూపబడినది. వేరువిధముగ తెలిపిననే తప్ప, అన్ని వేలములు ఉదయం 10 గంటలకు ప్రారంభింపబడును

సీరియల్ నెంబరు	తేది	స్థలము	స్టోరుల వివరము	వేలముదారుని పేరు
1.	22-11-48	ఆర్డినెన్సు డిపో, వైట్‌ఫీల్డు.	మిగిలిపోయిన బెంచీలు వగైరా.	మెసర్సు ఫ్రాంక్ అబ్రహాం, బెంగుళూరు
2.	22-11-48 (2 P.M.)	శాల్వేజి డిటాచ్‌మెంటు యలహంకా, బెంగుళూరువద్ద.	శాల్వేజి ఏరోప్లేనులు.	మెసర్సు ఫ్రాంక్ అబ్రహాం, బెంగుళూరు.
3.	23-11-48	శాల్వేజి సబ్ డిపో, అగ్రాం, బెంగుళూరు.	శాల్వేజి మామూలు శాల్వేజి ఐటమ్‌లు.	మెసర్సు ఫ్రాంక్ అబ్రహాం, బెంగుళూరు.
4.	24-11-48	నెం 6, మి నెంబరు, బెంగుళూరు.	మిగిలిపోయిన 2 & 4 గాలనుల కె. ఒ. వైపు టిన్నులు.	మెసర్సు ఫ్రాంక్ అబ్రహాం, బెంగుళూరు.
5.	25-11-48 (10 A.M.)	సివిల్ ఏరోడ్రోం, తిరుచ్చినాపల్లి.	మిగిలిపోయిన మారిస్ 8 వస్త్రాలు, కమర్షియల్ అంబ్యులెన్సు 1 నెం.	మెసర్సు ముద్రే అండు కో. మదరాసు.
6.	25-11-48 (3 P.M.)	ఆలిండియా రేడియో తిరుచ్చినాపల్లి,	మిగిలిపోయిన పోర్టు వి.కె. స్టేషను వాగన్ 1 నెం. ... బోగీలు,	మెసర్సు ముద్రే అండు కో, మదరాసు
7.	25-11-48 (4 P.M.)	అసిస్టెంటు గారిజన్ ఇంజనీర్సు ఆఫీసు, విజయవాడ.	మిగిలిపోయిన ... 444 పౌనులు.	మెసర్సు ముద్రే అండు కో, మదరాసు
8.	26-11-48 27-11-48	శాల్వేజి సబ్ డిపో, ఆవడి.	శాల్వేజి మామూలు శాల్వేజి ఐటమ్‌లు.	మెసర్సు దారి అండు కో, మదరాసు.
9.	27-11-48	నెం 4 ఆర్. ఎస్. డి. ఆవడి.	మిగిలిపోయిన ..., మి ..., ... బట్టలు.	మెసర్సు దారి అండు కో, మదరాసు.

నోటు: 1. వేలమునకు రెండురోజులు ముందుగా స్థలమువద్ద సరుకులు పరీక్షించుకొనవచ్చును.
2. వివరములకు ఆయా వేలందారులకు వ్రాయుడు.

రీజియనల్ కమిషనర్ (డిస్పోజల్సు),
యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగు, ఎస్ప్లనేడ్, మదరాసు.

గంటల పంచాంగం

సర్వధారి సం॥ కార్తీక శు॥ దశమి 1948 సం॥ నవంబరు 11 గురువారం
శు॥ దశమి ఘ 4-31 ; భా 24-0 వర్జ్యం ప 11-51 ల 1 38 వ.
శు॥ ఏకాదశి నవంబరు 12 శుక్రవారం ఏకాదశి ఘ 6-55 పూ.భా ఘ 27-7 వర్జ్యం ఘ 6-16 ల 8-2 వ.

ఆంధ్రపత్రిక

సర్వధారి సం॥ కార్తీక శు॥ దశమి గురువారం

తూ. బెంగాలు హిందువుల వలస

పశ్చిమబెంగాలు ప్రధాని డా॥ బి. సి. రాయిగారు సోమవారము నాడు చేసిన ప్రకటనను బట్టి ఇంత వరకు తూర్పుబెంగాలు (తూ. పాకిస్తాను) నుండి ప. బెంగాలుకు వలస వచ్చిన హిందూ కాందిశీకుల సంఖ్య 15 లక్షలు. అసలు తూ. బెంగాలు సంకొన్న మొత్తము హిందువులసంఖ్య 12½ మిలియనులు. దీనినిబట్టి హిందువులు ఎంత అధికముగ వలసపోవుచున్నారో వ్యక్తమగుచున్నది. ఈ కాందిశీకు లందు దాదాపు రెండులక్షలమందికి, ప. బెంగాలు ప్రభుత్వము సహాయము చేయుచున్నది. అప్పటికే నెలకు రు 25/ లక్షలు ఖర్చు చేయవలసివచ్చుచున్నది. ఇంత వరకు మొత్తము కోటి రూపాయలు వ్యయమైనది. కేంద్రప్రభుత్వము 80/ లక్షలు సహాయము చేసినది. ప. బెంగాలు ప్రభుత్వం ఈ విధముగ ఎంతో కాలము వ్యయమును భరించజాలదు. ధనవ్యయము మాట ఎటులున్నను, వచ్చిన కాందిశీకు లందరికీ నివాసము చూపగలుగుట, రేషను పద్ధతిని ఆహారమును సప్లయిచేయ గలుగుట అన్నిటికన్న కష్టమైన పని. కలకత్తాలో రేషనువిధానము భగ్నమగు పరిస్థితి ఇదివరకే ఏర్పడినది.

తూ. బెంగాలునందు తమ పరిస్థితి దుర్భరముగ నున్నగాని, హిందువులు ఈ విధముగ తమ ఆస్తిపాస్తులను వదలిరారు. తమ ప్రభుత్వముపై దుష్ప్రచారము చేయుటకు ప. బెంగాలువారు వలసను ప్రోత్సహించుచున్నారని వారనిరి. కాని ఆ వాదము ఎంత అసత్యమైనదో చానంతట అదే వ్యక్తమగుచున్నది. డా॥ రాయిగారు చెప్పినట్లు కేవలము తూ. బెంగాలు ప్రభుత్వముపై దుష్ప్రచారము చేయుటకు ఇన్ని లక్షలమందిని గమ్యస్థానము చెప్పి బాధలు అనుభవించమనెదరా? ఒకవేళ వారు చెప్పినప్పటికి ప్రజలు అందుకు సిద్ధపడెదరా? వలసకు కేవలము ఆర్థిక దుస్థితే కారణమైన ఒక్క హిందువులే కాక, ముస్లిములు కూడ వలసపోయి యుండవలెనుకదా? కాబట్టి తమస్థితి భరింపరానిదిగా పరిణమించుటవల్లనే హిందువులు తమ ఇస్లిపాకిల్లు వదలిపోవ వలసివచ్చినది. ఈ సందర్భమున తూ. బెంగాలు ప్రధాని ప్రసంగము లు పట్టి ధిక్కారణ్యములుగ కనుపడక మానవు. 'హిందూ ముస్లిముల సౌభ్రాతృత్వముపైననే పాకిస్తాను అభ్యుదయము ఆధారపడియున్నది. పాకిస్తాను ఇస్లాముచాజ్యమని ప్రకటించినంత మాత్రమున హిందువులు మాత్రము భయపడ నవసరములేదు" అని ఆయన చెప్పెను. కాని అనుభవము దానికిభిన్నముగ నున్నపుడు వారెన్నిమాటలు చెప్పిన ఏమిప్రయోజనము! ఇస్లామిక్ రాజ్యమని అనుటలోనే ముస్లిములు కానివారిస్థితి భిన్నముగ నుండునని బోధపడు చున్నది. ఇస్లాము సౌభ్రాతృత్వం బోధించుచున్నదని చెప్పవచ్చును. కాని పాకిస్తాను నాయకుల ధోరణిని చూచిన ఆ సౌభ్రాతృత్వము కేవలము, ముస్లిములకు మాత్రమే వర్తించగలదని, వ్యక్తమగు చున్నది. కాశ్మీరునందు అధికసంఖ్యాకులు ముస్లిములను వాదము చేతనే, ఆ సంస్థానమును వైవసము చేసుకొన తలపెట్టిరి.

గతివారము నాగపూరులో సర్దార్ పటేలు చేసిన ఉపన్యాసమునకు తూర్పు బెంగాలు ప్రధాని అపసవ్య అర్థములుతీసి సందర్భశుద్ధిలేని ప్రగల్భ వాక్యములను పలికెను. "తూర్పు బెంగాలునుండి హిందువులను తరిమివేయ పాకిస్తాను నిశ్చయించుకొనినట్లయితే తరిమివేయబడిన హిందువులకు నివాసము కలుగచేయుటకు అవసరమైన ప్రదేశమును ఇచ్చుటకు పాకిస్థాను అంగీకరించవలెను." అని సర్దార్ పటేలు తెలిపెను. ఈ మాటలో దురాక్రమణ సూచన ఎక్కడ నున్నదో తూర్పుబెంగాలు ప్రధానికే తెలియవలెను. ఉభయరాష్ట్రముల సరిహద్దును మార్చుటకు ఈ వలసను సాకుగ పెట్టలేదు. రాడ్క్లిఫ్ సరిహద్దు తీర్పును పరస్పర అంగీకారముతోనే మార్చదలచిరి. పూర్వ ఒప్పందమును భగ్నపరచ తలపు భారతనాయకులకు ఏకోశమున లేదు. హిందువులకు విశ్వాసమును కలిగించి, వారి వలసను ఆపుటయొక్క ఆవశ్యకతను పాకిస్తానుచేత గుర్తింపచేయుటే సర్దారు పటేలు మొదలైన నాయకుల ఉద్దేశము. ఇదివరకు పాకిస్తానుకు వెళ్లి తిరిగివచ్చిన ముస్లిములకు భారతప్రభుత్వము తిరిగి చోటు చూపించినది. అట్టి పరిస్థితిలో, తన ప్రదేశములోనున్న హిందువులను న్యాయముగ చూచి వారు భయభ్రాంతులై వెడలి పోకుండ చూచుట పాకిస్తాను ధర్మము. ఇట్లు మితిలేకుండ హిందువులు వలసవచ్చిన భారత ప్రభుత్వము ఎంత క్లిష్టస్థితి నెదుర్కొనవలసి యున్నదో పాకిస్తాను వారిచే గ్రహింపచేయుటే సర్దార్ పటేల్ ప్రసంగ ఉద్దేశము. "పాకిస్తాను ఇష్టపడిన తూర్పు బెంగాల్ హిందువుల వలస సమస్యను స్నేహభావముతో పరిష్కరింపవచ్చును." అని సర్దార్ పటేల్ చెప్పెను. ఆ మాటను పాకిస్తాను ప్రభుత్వము గమనించక పోయినది. అలా స్నేహభావముతో పరిష్కరించుటకు అంగీకరించని పక్షముననే "తూర్పు బెంగాలు హిందువులసమస్య" ఉభయ అధినివేశములకు తగాయిదాకు మూలమగునని ఊరికే గుడ్లువచ్చచెప్పి చూస్తూ ఊరకొనజాలమని ఆయన చెప్పెను. తగాయిదాను తెచ్చిపెట్టుట కాదు అను బాధ్యత పాకిస్తానుపైననే యున్నది. వారి ప్రధాని తూర్పు బెంగాలుకు వెళ్లనున్నాడు. ఆయన పరిస్థితిని ఆకళింపు చేసికొని, హిందువులవలస ఆగిపోవు నట్టి పరిస్థితిని కల్పించెదరని ఆశించుచున్నాము. వచ్చే నెలయందు ఉభయ అధినివేశ ప్రతినిధుల సభ జరుగనున్నది. అపుడు స్థిరపరిష్కారము లభించగలదని ఆశించుచున్నాము. వస్తుకవిషయమున ఒకంబడిక కుదిరినపుడు ఈ అంశముపైన కూడ ఒప్పందము కుదురకపోదు.

జమీందారీ బిల్లు అమలు

'మద్రాసు ప్రభుత్వానికి ఎట్టిఆటంకంవుండదు'

రెవిన్యూమంత్రి అభిప్రాయం

చెన్నపట్నం, నవంబరు 10: జమీందారులకు ఇవ్వవలసిన పరిహారమును రొక్కరూపముగా గాని, పత్రరూపముగా గాని, వాయిదాలుగా గాని ఏ విధముగా నైననూ ముట్టచెప్పుటకు మద్రాసు జమీందారీ బిల్లులో నిబంధన ఉండుటవల్ల తమ బిల్లు అమలుకు ఎట్టి ఆటంకమూ ఉండదని మద్రాసు ప్రభుత్వ రెవిన్యూ శాఖామాత్యులు కళా వెంకటరావుగారు ఆంధ్రపత్రిక ప్రతినిధితో ఢిల్లీనుంచి వచ్చిన మీదట చెప్పిరి: ఢిల్లీ రామపాద సాగరం నిమిత్తం వెళ్ళియుంటిమనియు, క్యాచిక్కముగా కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రితో జమీందారీబిల్లు అమలునుగూర్చి చర్చించితిమనిరి.

కౌన్సిలులో బిల్లు ఆమోదించిన మీదట సుమారు ఆరువారములు గవర్నరు జనరలు అనుమతికి పట్టుననియు, జమీందారీల సర్వే సెటిల్మెంటుకు సుమారు ఎన్నడమ పట్టుననియు, అందువల్ల పరిహారము ఏ రూపముగా ఇవ్వవలెనన్నది ఈ నాడే తేల్చుకోవలసిన అగత్యము లేదనిరి.

మద్రాసు ప్రభుత్వము పరిహారమును సగము రొక్కరూపముగను, సగము ధనరూపముగను ఇవ్వవచ్చుననియు, లేదా వాయిదాలుగా సాలుకు 2¼ కోట్ల చొ॥న అయిదుసంవత్సరాలలో పంచవర్ష ప్రణాళిక ప్రకారం 12¼ కోట్లు పరిహారము ఇచ్చివేయవచ్చుననియు కేంద్ర ప్రభుత్వంవారు మద్రాసు ప్రభుత్వమువారు ఋణము చేయుటకు అంగీకరించుచున్నను సాలీనా జమీందారులవల్ల వచ్చు 1 కోటికి తోడు, జనరల్ రెవెన్యూలనుంచే ఇవ్వవచ్చుననియు, బిల్లు అమలుకు తుదకు అవసరమైతే రిజర్వునుంచి కావలసిన ధనమును తీయుటకు కూడా వెనుదీయరనియు మద్రాసు ప్రభుత్వము తరఫున ఆర్థిక మంత్రుల సమావేశమున తెలుపుకొన్నట్లు తెలియుచున్నది. కేంద్ర ప్రభుత్వము మద్రాసు జమీందారీ బిల్లు అమలుకుముందుకు అభ్యంతరము పెట్టరాదని వాదించబడె ననియు, అందువల్ల బిల్లు అమలు ఆగదనియు తెలియుచున్నది.

కృష్ణ పెన్నారు ప్రాజక్టు

సర్వేకు ఉత్తరువు

మదరాసు, నవంబరు 9: కృష్ణ పెన్నారు ప్రాజక్టునకు 78 కోట్లు అంచనా వేయబడినదనియు, భూమి సర్వే చేయుటకు మదరాసు, హైదరాబాదు ప్రభుత్వములు రెండును ఉత్తరువుచేసినవనియు అధికారవర్గములవారు తెలుపుచున్నారు. దీనివల్ల 25 లక్షల ఎకరాలు క్రొత్తగ సాగగునని అంచనా వేసిరి. ఈ ప్రాజక్టువల్ల సాగునకు నీరకాక, పెన్నారునుండి కావేరి పూండిరిజర్వాయరుకు గ్రేవిటీ, దీద్వారా మదరాసునకు కొరతలేని త్రాగునీరు సప్లయి చేయుననియు, చివరకా నీరు దక్షిణ కొండ్కాడు జిల్లాలో వెల్లారునదికి కలియుననియు సూచింపబడెను.

ఓటర్లుగా చేరిన వయోజనులసంఖ్య

చెన్నపట్నం, నవంబరు 10: రాష్ట్రములోని వయోజనులలో నూటికి 93 వంతుకి ఓటర్లుగా చేర్చుకొనుట అయినదని రాష్ట్ర ఎలక్షన్ కమీషనర్ శ్రీ వెంకటేశ్వరన్ తెలిపిరి. అనగా మొత్తము జనసంఖ్యలో నూటికి 47-5 వంతులమంది చేరినట్లు, అక్టోబర్ 8-9 తేదీలలో 23974712 మంది ఓటర్లుగా చేరిరి. ఈ లెక్కలలో కొన్ని చిత్తూరుజిల్లా గ్రామములు, కనరా జిల్లాలలోని కాసరగాడ్ తాలూకా, విశాఖలోని గూడెం తాలూకా లెక్కలు లేవు.

ఇండియాపాకిస్థానులమధ్య వ్యాపార ఒడంబడిక

బొంబాయి, నవంబరు 9: ఇండియా, పాకిస్తాను ప్రభుత్వముల వ్యాపార కార్యదర్శుల ఆధిపత్యమున ఉభయదేశ ప్రతినిధి వర్గములకు జరిగిన సంభాషణలలో సామరస్యము కుదిరినది.

ఇండియానుండి పాకిస్తానకు 8 లక్షల బేళ్లు వస్త్రములు, లక్ష బేళ్లు నూలు, పాకిస్తానునుండి ఇండియాకు ఆరున్నర లక్షల బేళ్ల పత్తి పంపబడును. ఈ నిర్ణయమును ఉభయ ప్రభుత్వములు ఆమోదించిన పిమ్మట ఢిల్లీ కరాచీలలో ఒకేసారి ప్రకటనలు జరుగును. గుడ్డ, నూలు ఎగుమతులు ఇండియా ప్రభుత్వముద్వారా జరుగును గాని, పాకిస్తానులో వీనిని వ్యాపారస్తులే దిగుమతి చేసికొందురు.

పాలస్తీనాలో శాంతి పునరుద్ధరణకు బంచ్ పథకం

మండలి రహస్య సమావేశంలో చర్చ

పారిస్, నవంబరు 9. యూదు అరబ్ పక్షముల మధ్య సమరాంగణముగా మారిన పాలస్తీనాకు శాశ్వతశాంతిని ప్రసాదించే తలంపుతో, ఐక్యరాజ్యసమితి పాలస్తీనా తాత్కాలిక మధ్యవర్తి డా॥ రాల్ఫ్ బంచ్ నేటిరాత్రి భద్రతామండలి రహస్యసమావేశములో, మూడు అంశములతో కూడిన తీర్మానము నొకదానిని ప్రతిపాదించెను. తీర్మానములోని మూడు అంశములు: మొదటిది పాలస్తీనా విషయంగ ములలో యుద్ధవిరమణకు సంబంధించిన ముఖ్యసమస్యలన్నిటిని పరిష్కరించుట, రెండవది ఉభయపక్షముల సేనలను, ఒకదానికొకటి సంబంధం లేకుండా చేయుట, మధ్య కొంత భూభాగమును తటస్థముగా వదలి, శాశ్వత సంధి ఏర్పాటుచేయుటకు మూడవది, ఉభయ పక్షముల సేనలను తగ్గించి, వాటిని ఉపసంహరించుట.

ఈ తీర్మానముపై తొలి చర్చ జరిగిన తరువాత, మండలి సమావేశం రేపు ఉదయమునకు వాయిదాపడెను. మండలి తిరిగి రేపు ఉదయంకూడా రహస్యముగనే సమావేశమగును.

తూర్పు బెంగాల్ హిందువుల వలస

పటేల్‌కు నూరిల్ అమీన్ జవాబు

ఢాక్కా, నవంబరు 8: తూర్పు బెంగాల్ నుంచి అసంఖ్యాకంగా హిందువులు వలసవచ్చుట నిలచిపోక పోయినట్లయితే, అలా వలసవచ్చిన హిందూ కాందిశీకుల పునరావాసం నిమిత్తమై పాకిస్తాన్ తగినంత మేర భూభాగమును యివ్వవలసివచ్చునని, నాగపూరులో, యిటీవల భారత ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రసంగవశమున అనినట్లు పత్రికలలో ప్రచురితమైన మాటలను తూర్పుబెంగాల్ ప్రధాని నూరుల్ అమీన్ నేడు మైమన్ సింగ్‌లో జరిగిన బహిరంగసభలో మాట్లాడుచూ నిశితముగా ఖండించెను.

ఉభయ అధినివేశములకు సాయుధ సంఘర్షణ సంభవించుననే ధోరణిలో సర్దార్ పటేల్ చేసిన ప్రసంగం, 'తూర్పు బెంగాల్ నుండి హిందువులవలస యిదివరకు కంటె ఎక్కువగుటకే దోహదమగును. పాకిస్థాన్‌పై భారతదేశ దురాక్రమణ సంకల్పమే, సర్దార్ పటేల్ ప్రసంగము యొక్క అంతరార్థమైనట్లైన, భారతదేశ సవాల్‌ను పాకిస్థాన్ ఎదుర్కొనును. మన స్నేహితులు ఏవో అరచుచు ఉంచుకొనే, పాకిస్తాన్ నిర్మాణమునకు భారత నాయకులు ఒప్పుకొనిరి. అంతేగాని వారి ఒప్పుకోలు హృదయపూర్వకమైనదిగాదు. ఉభయ అధినివేశములమధ్య ఒడంబడికలు ఉన్నప్పటికి, ఆర్థిక దిగ్బంధనల ద్వారా పాకిస్థాన్‌ను విచ్ఛిన్నంచేయుటకు, భారత నాయకులు ప్రయత్నించిరి. ఈ ఆర్థిక దిగ్బంధముల స్థానే యిప్పుడు పశుబల ప్రయోగమును ప్రయోగించి పాకిస్థాన్‌ను విచ్ఛిన్నంచేయ వలెనని వారు ప్రయత్నించుచున్నారు: తూర్పు బెంగాల్‌నుంచి హిందువులు వలసపోవుటకు కారణం తూర్పుబెంగాల్ ప్రభుత్వంకాదు. మానసికమైన భయంవల్ల, ఆర్థిక కారణములవల్లనే, హిందువులు వలసపోతున్నారు. ఈ వలసకు అంతకూ కారణం పరాయి ప్రాబల్యమే. బాధ్యతారహితంగా భారత నాయకులు ప్రకటనలు చేయుట కూడా ఒక కారణమే. ఎందువల్లననగా యీ ప్రకటనల ఫలితంగా, అల్పసంఖ్యాకులలో ఒకవిధమైనభయం యేర్పడిందని, తూర్పు బెంగాల్‌నుంచి పశ్చిమబెంగాల్‌కు వలసపోయిన హిందూనాయకులు, ఎన్నికల ప్రయోజనాన్నాశించి వలసను ప్రోత్సహించుచున్నారు. అని నూరుల్ అమీన్ అనెను.

సర్దార్ పటేల్ ప్రసంగమును పురస్కరించుకొని తూర్పు బెంగాల్ ప్రధాని యిట్లనెను.

తూర్పు బెంగాల్‌నుంచి హిందువులు తరలిపోవుచుండుటచే, పాకిస్థాన్‌ను బెదిరించుట జరుగుచున్నది. కాని పాకిస్థాన్‌పై యెవరికైనా యెట్టి దుష్టవాంఛలైనా ఉంటే, భోరఫలితాలు అనుభవించవలసి ఉంటుంది సుమా అని నేను హెచ్చరించుచున్నాను. ఈ బెదరింపులకు పాకిస్థానీయులు లేశమాత్రము జంకబోరు. ముస్లిం జాతికి స్వంత రాజ్యమును సాధించుటకై అనేక త్యాగములుచేసి, ఒకేపతాకక్రింద ఏకీభావముతో నడుముకట్టుకొని పనిచేసి స్వాదా పాకిస్థాన్ నామోచ్చారణ చేయుచున్న పాకిస్థానీయులు, మాతృదేశ సంరక్షణార్థం అసువులర్పించుట కేమా క్రమాడెదియును."

విలాసవస్తువులపై సుంకంహెచ్చింపు!

(1-వ పేజీ తరువాయి)

లైన విదేశ మద్య పానీయాలు, పొగాకు, ముత్యాలు, సిగరెట్లు, వెండి, బంగారు పూతపూసిన కొన్ని రకాలవస్తువులు, ఆట వస్తువులు మొదలైన మరికొన్ని విలాస వస్తువులమీద దిగుమతి సుంకములు పెంచబడును. ప్రతి వస్తువుమీద ఆ వస్తువువిలవలో నూరింట 25 వంతులదాకా సుంకం పెంచబడినది.

సిల్కు, ఆర్టుసిల్కు బట్టలమీద సర్‌ఛార్జి నూరింట 20 వంతులు మొదలుకొని నూరంట 50 వంతులదాకా పెంచబడును. మోటారుకార్లు, టాక్సీలమీదకూడా దిగుమతి సుంకములు పెంచుటకు నిర్ణయించబడెను. ఇదివరకు వీటిమీద వాటి వాటి ధరల్లో నూరింట 50 వంతుల చొప్పున దిగుమతిసుంకం వసూలుచేయబడుతూ ఉండేది; కొన్ని ప్రత్యేక సందర్భములలో ఈసుంకం నూరింట 42½ వంతులకు తగ్గించబడేది. కాని ఇప్పుడు ఈ రెండురేట్లు నూరింట 60 గాను నూరింట 54 గాను మార్చబడినవి.

మోటారు సైకిల్సు, బస్సులు, లారీలు మొదలైన వాటిమీద మాత్రం సుంకం పెంచబడలేదు. స్టెర్లింగు మొదలైన సులభంగా లభ్యమయే కరెన్సీ ఉన్న ప్రాంతాలనుండి, పైజెప్పిన వస్తువులలో ఏ రే వస్తువులను దిగుమతి చేయించుకోడానికి వీలు ఉన్నా వాటిని జనరల్ లైసెన్సు క్రిందనే దిగుమతిచేయించుకోడానికి ప్రతివారికీ అవకాశము కల్పించబడును. చమురుగింజలు, చమురు, బట్టలపై ఎగుమతి సుంకములను విధించడంవలన ఎగుమతి వ్యాపారం దెబ్బతింటున్నదని అనే మంది వర్తకులు ఇటీవల విజ్ఞప్తి చేసిరి. ఈవిషయాన్ని సాకల్యంగా విచారించిన పిమ్మట, భారత ప్రభుత్వం ఈక్రింది నిర్ణయాలను చేసింది. ఒకటి, ఇదివరలో ఎగుమతిచేసే బట్టలపైప్రతి దానిమీదనూ ధరలో నూరింట 25 వంతుల చొ॥ ఎగుమతి సుంకం విధింపబడేది; ఇప్పుడు అది నూరింట 10 వంతులకు తగ్గించబడినది. ఆముదము, ఆముదపుగింజలమీద ఎగుమతి సుంకం పూర్తిగా లద్దుచేయబడినది.

తెలంగాణా ప్రజల నిరోచితపాత్ర

1 వ పేజీ తరువాయి

బడెను, 270 కరోడ్గిరీనాకాలు ధ్వంసమొనర్చబడినవి. 868 చోట్ల ప్రజలు పోలీసు స్టేషన్లను, రజాకార్ కేంద్రములను ఎదుర్కొని నాశనమొనర్చిరి. 15 మాసములం జరిగిన ద్వంద్వయుద్ధములలో 23 మంది ఆంధ్రులు హతులైరి. వాటూలలోని 7 గ్రామములు, మల్లకల్లిలోని 2 గ్రామములు, వరంగల్లుజిల్లాలోని 12 గ్రామములు, గానుగపాడులోని 6 గ్రామములు, జాలమూడిలోని 2 గ్రామములు, అమరవరంలోని 4 గ్రామములు స్వాతంత్ర్యం ప్రకటించుకొని, సంస్థాన కాంగ్రెసు ఆధిపత్యమున స్వంతపంచాయతి ప్రభుత్వము లేర్పరచుకొన్నవి. తెలంగాణాలో 47 అక్టోబరు 14 న 16 చోట్ల, 48 ఫిబ్రవరి 26 న 43 చోట్ల, 48 ఆగస్టు 7 న 10 చోట్ల కోపోద్రిక్తులైన ప్రజలచే రైలు పట్టాలు పెరికివేయబడుట, టెలిఫోన్ తీగలు కత్తిరించబడుట జరిగెను. పోరాటకాలంలో మొత్తం 7,62,96,320 రూపాయల విలువచేయు సొత్తు దోచుకొనబడినదని, 9,759 ఇళ్లు తగులబెట్టబడినవని, 1035 ప్రజలు చంపబడినవని, 396 మంది స్త్రీలు బలాత్కరించబడినవని 168 మంది మిలిటరీ పోలీసు ఉద్యోగులు హతులైరని వార్తలు వచ్చినవి.

నివేదికను ముగించుచు ఆచారిగారు, బొమ్మకంటి సత్యనారాయణ, మాడపాటి రామచంద్రరావుగార్ల తోడ్పాటును ప్రశంసించిరి.

వివిధ విషయములపై చర్చలు జరిగిన తర్వాత ఈ దిగువ తీర్మానములు చేసిరి. జాతిపిత మహాత్మాగాంధిని గోల్పోయిన దుఃఖభారంతో, ఆయనకు జోహారు లర్పించుచు, ఆ మహాత్మ మనకు చిరకాలం దివ్యజ్యోతిని ప్రసాదిస్తూ మన పురోగమనమును సత్యపథమున నడుపునని విశ్వసించుచున్నాము.

హైదరాబాదు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయుంపట్ల, గడ్డు దినాలలో మద్రాసు, సి. పి. బొంబాయి ప్రభుత్వాలు ముఖ్యంగా కృష్ణాజిల్లా అన్నతాధికారులు చూపిన సానుభూతి అపూర్వమైనది. హృదయపూర్వకమైన సహాయముద్వారా పోరాటమునకు అద్వితీయమైన శక్తి నిచ్చి విజయసాధనకు తోడ్పడిన వీరికి యీ సర్వాంగసభ తెలంగాణా ప్రజల పక్షాన కృతజ్ఞత తెల్పుచున్నది.

అహింసాయుత పోరాటం ద్వారా భారతదేశ స్వాతంత్ర్యాన్ని సాధించిన అఖిలభారత కాంగ్రెస్ కార్యకారిణీ సంఘు చిరకాలసభ్యుడు, సంస్థానాల ప్రజా స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించి విజయుడుంపి ప్రయోగించిన అద్వితీయ సేనా సంపన్నుడు, గాంధీ తత్వ భాష్యకారుడు, అర్థశాస్త్ర ప్రవీణుడు, అద్వితీయ రాజకీయ ధురంధరుడు అయిన శ్రీ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారు అధ్యక్షులుగా ఎన్నికవటం హైదరాబాదు సంస్థాన ప్రజలకు ఆహ్లాదకరం. భాషాప్రయుక్త రాష్ట్ర స్థాపనోద్యమ ముఖ్యుడైన ఆంధ్ర నాయకుడు తీవ్ర పోటీ నెదుర్కొని స్వతంత్ర భారతంలో ప్రథమ రాష్ట్రపతిగా ఎన్నికైనందుకు తెలంగాణా ప్రజలపక్షాన యీ కార్యవర్గం తన నూతన రాష్ట్రపతిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నది. వీరి సమర్థ నాయకత్వంలో హైదరాబాదు ప్రజల సమస్యలు సహేతుకంగా పరిష్కరింప బడగలవని యీ కార్యనిర్వాహకవర్గం ఆశిస్తున్నది.

హైదరాబాద్ ప్రజాపరిషత్తు

త్వరలో నవాబుకొత్త ప్రకటన

(స్వకీయవిలేఖరి)

హైదరాబాదు, నవంబరు 10: హైదరాబాదు ప్రజాపరిషత్తు ఏర్పాటు విషయమై నిజాంనవాబు త్వరలో ఒక కొత్త ప్రకటన చేయునని తెలియుచున్నది.

హిందూ ముస్లిం సరిసమాన ప్రాతినిధ్యం ఆధారముగ ప్రజాపరిషత్తు ఏర్పాటుచునని లోగడ నవాబు ప్రకటించి ఉండెను. ఇప్పుడాయన ఆ ప్రకటనను ఉపసంహరించి, వయోజన ఓటింగు ప్రాతిపదికగ ప్రజాపరిషత్తు ఏర్పాటు చేయబడుననీ, భారత ప్రభుత్వముతో సంస్థానమునకు ఉండవలసిన సంబంధబాంధవ్యములను నిర్ణయించుట, సంస్థానమునకు బాధ్యతాయుత పరిపాలన ఆధారముగ రాజ్యాంగమును తయారుచేయుట ఈ ప్రజాపరిషత్తు కర్తవ్యమని ఆయన ప్రకటించునని తెలియుచున్నది.

తక్కెళ్లపాడు కాంగ్రెస్ వాది ఘోరహత్య

కమ్యూనిస్టు దురాగతం

విజయవాడ, నవంబరు 10: కృష్ణాజిల్లా నిజాంసరిహద్దున గల తిక్కెళ్ళపాడులో, ఈనెల 6-వ తేదీ రాత్రి సాయుధులైన 15 మంది సంస్థాన కమ్యూనిస్టులు కాంగ్రెసు వాది అయిన జి. సీతారామరావుగారిని చంపివేసినట్లు వార్తవచ్చినది. తుపాకులు, బల్లెములు, లాఠీలుగల ఈ కమ్యూనిస్టులు సీతారామరావుగారి ఇల్లు చుట్టుముట్టి కొందరు ఇంటప్రవేశించి, సీతారామరావుగారిని పట్టుకొని, కాళ్లుచేతులు కట్టివేసి పిడిలోకి తీసుకువచ్చి, ఇంటికి 100 గజముల దూరమున ఆయనను బాగా బాదిస్పృహతప్పి పడిపోయినమీదట పొడిచి చంపివేసినట్లు తెలిసినది. సీతారామరావు శరీరంమీద, కాలమీద 12 పోట్లు కనిపించినవట.

ఈ వార్త తెలిసి కృష్ణా డి. ఎస్. పి., సి. ఎస్. పి. ఆ గ్రామంవెళ్లి విచారణ జరిపిరి. దరిమిలాను పోలీసువారు సంస్థానములోని తూడవరం, లక్కవరం మొదలగు గ్రామములలో సోదాలుజరిపి, ఈ హత్య చేసిన యర్రాసత్యం మురాకు చెందినవారని అనుమానించబడిన 5 గురు సంస్థాన కమ్యూనిస్టులను అరెస్టుచేసిరి.

హైదరాబాద్ స్టేటు కాంగ్రెసు తగవులు

హైదరాబాదు, నవంబరు 10: స్టేటు కాంగ్రెసునందు వివిధ భిన్నవర్గాలవారు పటేలు మున్నగు కాంగ్రెసు పెద్దల సహాయంతో ఏకీభావం కుదుర్చుకొని తగవులు పరిష్కరించుకొనుటకై, 13 వ తేదీ ఢిల్లీ వెడలుచున్నారు.

కొత్త తోకచుక్క

సాయంకాలము షుమారు 5 గంటలవేళ శుక్రగ్రహపరిసరములలో ఒక కొత్త తోకచుక్క కనిపించుచున్నట్లు అనేక దేశములలో గమనించుకినది. దీనికి తాత్కాలికముగా "1948 తోకచుక్క" అని పేరు పెట్టబడినది. ఆస్ట్రేలియా, ఆఫ్రికా, ఇంగ్లండు, మెక్సికో, భామాస్, ఉరుగ్వే ప్రాంతములనుండి దీనిని అనేకులు చూచియున్నారు. ఈ తోకచుక్క కొత్తదో, లేక, అప్పుడప్పుడు భూవాసులకు కనుపడి పోవుచుండు తోకచుక్కలలో ఒకటో, ఇది ఏ మార్గమున ఏ దిక్కుగా పోవుచున్నదో నిర్ణయించుటకు కనీసము మూడు పోటోలైనను కొన్నిరోజుల వ్యవధిలో తీయవలెనని ఆస్ట్రేలియా శాస్త్రజ్ఞులు చెప్పుచున్నారు. దీనికాంతినిగురించి కూడ వివిధ ప్రాంతములనుండి భిన్నాభిప్రాయములు వినవచ్చుచున్నవి. దాని కాంతి శుక్రుని కాంతిలో అయిదవ వంతని ఆఫ్రికావారును, శుక్రునికన్న ఇది ఎక్కువ కాంతివంతముగా నున్నదని మెక్సికో వారును చెప్పుచున్నారు. 1947 డిసెంబరులో ఇట్లే ఒక తోకచుక్క కనిపించియుండెను.

ఇండొనీషియా భవిష్యత్తు

రిపబ్లిక్ ప్రధానితో చర్చకు డచ్చి నిర్ణయం

బటేవియా, నవంబరు 9. ఇండొనీషియా భవిష్యత్తును గురించి, రిపబ్లిక్ ప్రధానియైన డా॥ మహమ్మద్ హట్టాతో సంప్రదింపులు కొనసాగించవలెనని, నెదర్లాండ్ "శాంతి సంఘము"లోని ఐదుగురు, డచ్చి ప్రతినిధులు లైదుగురు నేడు నిశ్చయించుకొనిరి. ఈ శాంతి సంఘమువారు సంప్రదింపులు సాగించుచు ప్రస్తుతం జోగ్జకర్తాలో నున్నారు.

డచ్చి ప్రతినిధులు యీ విధముగా నిశ్చయించుకొనుటవల్ల, ఇండొనీషియా సమస్యాప్రతిష్టంభన శాంతియుతంగా పరిష్కారం కాగలదనే ఆశ పొడకట్టుచున్నదని అభిజ్ఞులనిరి.

సంప్రదింపుల పునఃప్రారంభమునకు సరిగా త్రిపాతిపదిక విషయమై రిపబ్లికన్ ప్రధానితో డచ్చి ప్రతినిధులు సంభాషించుచున్నట్లు తెలియుచున్నది. రిపబ్లిక్ ప్రధానితో క్రితంవారమే డచ్చి విదేశాంగ మంత్రి డా॥ స్టిక్కర్ సంప్రదింపులు ప్రారంభించెను. కాని అంతకు పూర్వం డచ్చిప్రభుత్వం పంపిన లేఖకు, రిపబ్లిక్ ప్రభుత్వ సమాధానం పంపుటతో సంప్రదింపులనుండి, స్టిక్కర్ ఉపసంహరించుకొనెను. సంప్రదింపుల పునఃప్రారంభమేదైనా ఉంటే, అది ఐక్యరాజ్యసమితి సుహృద్భావ సాధన సంఘ యాజమాన్యమున జరుగవలసినదేనని తెలుపుమా, స్టిక్కర్ సంప్రదింపులకు తావులేవని రిపబ్లిక్ ప్రభుత్వం డచ్చి ప్రభుత్వమునకు తమ సమాధానములో స్పష్టపరచినదని నమ్మకమైన వర్గములద్వారా తెలియుచున్నది.

డచ్చి 'శాంతిసంఘము' బటేవియాకు తిరిగి రాగానే, డచ్చి విదేశాంగ మంత్రి డా॥ స్టిక్కర్ హాలండుకుపెళ్లి, పరిస్థితిని మంత్రివర్గమునకు నివేదించును.

అలిమిన్ చావలేదు

ప్రముఖ ఇండొనీసియన్ కమ్యూనిస్టు నాయకుడైన అలిమిన్‌ను ఉరితీయలేదని రిపబ్లికన్ రక్షణ శాఖోద్యోగి ద్వారా తెలియవచ్చినట్లు జోగ్జకర్త రేడియో నేటి రాత్రి తెలిపెను.

అంతరధినివేశ సమావేశం

కరాచీ, నవంబరు 9: తూర్పుబెంగాలు నుండి వచ్చుచున్న హిందూ కాందిశీకులకు ఆవాసం కల్పించే నిమిత్తం, పాకిస్తాన్ తమకు కొంత భూమి ఇవ్వవలెనని సర్దార్ వల్లభాయ్ పటేలు ఇటీవల చేసిన ప్రతిపాదన అంతరధినివేశ సమావేశంలో చర్చకు రాగలదని తెలియుచున్నది.

సమావేశం న్యూఢిల్లీలో డిసెంబరు మొదటివారంలో జరుగుననీ, పాకిస్తాన్ ప్రధాని లియాకతాలీఖాన్ సమావేశమునకు హాజరుకావచ్చుననీ తెలియుచున్నది.

ఈ విషయమును పాకిస్తాన్ కాందిశీక మంత్రి ఖ్వాజా సాహబుద్దీన్ నేడొక పత్రికా ప్రతినిధుల సమావేశంలో వెల్లడించెను.

ఈమాసాంతంలోగా భాషారాష్ట్ర నివేదిక

బొంబాయి, నవంబర్ 9: భాషారాష్ట్ర విచారణసంఘం బొంబాయిలో తన కార్యక్రమమును ముగించుకున్నది. కమీషన్ సభ్యులు నవంబరు 19, 20 తేదీలలో ఢిల్లీలో సమావేశమై రాజ్యాంగ పరిషత్తుకు నివేదికను తయారు చేయుదురు. ఈ మాసాంతంలోగా నివేదిక తయారు కాగలదని తెలియుచున్నది. "మా విచారణవలన దేశంలో రేగిన ఆవేశాలు ఉద్రేకాలు త్వరలోనే ప్రశాంతించగలవనీ, రాజ్యాంగపరిషత్తు ఇచ్చే తీర్పును అందరూ బద్ధులై ఉండగలరనే మేము ఆశించుచున్నాము." అని కమీషన్ ప్రతినిధి ఒకడు చెప్పెను.

నగరములో అర్ధరాత్రి వరకు బస్సులు

చెన్నపట్నం, నవంబర్ 10: చెన్నపట్నములో అర్ధరాత్రివరకు ముఖ్య మార్గములలో బస్సులను నడుపుటకు రవాణా శాఖవారు నిర్ణయించిరి. ప్రస్తుతము పారిస్-తిరువల్లిక్కేణి మార్గములో బస్సులను అర్ధరాత్రివరకు నడుపుదురు. ఇది ఉపయోగకరమైనదని తోచినచో మైలాపూరుకు త్యాగరాయనగరమునకు కూడా నడుపుదురు. ప్రస్తుతము రాత్రి 9-32 గంటల తర్వాత బస్సులు బయలుదేరుటలేదు.

'బలీయమైన కేంద్రప్రభుత్వమున్నను రాష్ట్రములను దుర్బలం చేయరాదు'

రాజ్యాంగ ముసాయిదాపై చర్చ సమాప్తం: సోమవారంనాటికి తిరిగి సభ వాయిదా

ఢిల్లీ, నవంబరు 9: భారతరాజ్యాంగ నూతనవిధానపు ముసాయిదాను స్థూలంగా విమర్శించి చర్చించుట నేడు రాజ్యాంగపరిషత్తులో ముగిసినది. సభ తిరిగి వచ్చే సోమవారమునాడు సమావేశమగుటకు వాయిదా వేయబడెను.

రాజ్యాంగవిధాన ముసాయిదాలో సవరణలు చేయవలెనని కోరుచు ఇంతవరకు 3,000 సవరణలను సభ్యులు దాఖలుచేసిరి. ఇంకా ఎవరైనా సవరణలను సూచింపగోరినయెడల గురువారం సాయంకాలమునకు వాటిని దాఖలుచేయవలెను.

ముసాయిదాను స్థూలంగా విమర్శించుటకై ప్రారంభింపబడిన చర్చ నేడు కొనసాగింపబడెను.

నేటి సభ ఆరంభం కాగానే మొట్టమొదట తిరువాన్కూరు ప్రతినిధి శంకరను గారు ఉపన్యసించుచు ఇట్లు చెప్పిరి:

ఈ రాజ్యాంగ విధానంలో రాష్ట్రప్రభుత్వములపైన బాగా అధికారం చలాయింప గల్గుటకు కేంద్ర ప్రభుత్వమునకు ఎక్కువ అధికారములు కల్పింపబడెను. ఈ విశేషాధికారములను కేంద్ర ప్రభుత్వం చలాయింప గల్గుటకు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రముల వల్లను, సంస్థానాల వల్లను ఎక్కువ ద్రవ్యము వసూలు కావాలి. క్రొత్త రాజ్యాంగంలో తిరువాన్కూరు సంస్థానము తన ఆదాయములో నూటికి 15 వంతు కేంద్ర ప్రభుత్వానికి సమర్పించుకోవలసి వచ్చును. అట్టి స్థితిలో తిరువాన్కూరు సంస్థానము తనపరిపాలనను తాను సమర్థముగా ఎట్లు సాగింపగల్గును! హిందీని యావద్భారత రాజకీయ వ్యవహారభాషగా చేయవచ్చును. కాని హిందీ విషయములో దక్షిణ భారతదేశప్రజలు బాగా నేర్చుకో వలసి యున్నది. అందుకు 10 లేక 20 సంవత్సరాల కాలము పట్టును.

మొసలికంటి తిరుమలరావుగారు

మొసలికంటి తిరుమలరావుగారు మాటలాడుచూ, ప్రపంచశాంతి పరిరక్షణ విషయంలో భారత ప్రభుత్వం చాలా ప్రధాన భూమికను నిర్వహించవలసి వున్నదని, అందుచే ప్రత్యేక బాధ్యతలు గూడా ఉన్నవని, కాబట్టి దేశమును కామన్వెల్తుతో గాని, సామ్రాజ్యవాద దేశములతో గాని కట్టుదిట్టంగా బంధించుట తగదని సూచ్చరించెను.

"ప్రపంచంలో యెవరితోనూ స్పర్థ లేకుండా చూడటమే భారతదేశ కర్తవ్యం. ఆంగ్లో-అమెరికన్ కూటమి ఒకటి వున్నప్పటికి గూడా, బ్రిటిష్ సామ్రాజ్యం పట్ల ప్రచ్ఛన్నంగా అమెరికావారు యీర్ష్య కలిగి ఉన్నది."

బలీయమైన కేంద్రప్రభుత్వం ఉండవచ్చు. అంతమాత్రమున రాష్ట్రములను బలహీనపర్చ తగదు. తమ ఆదాయములను అభివృద్ధి పరచుకొనుటకు రాష్ట్రములకు తగినంత స్వపరిపాలనా ప్రతిపత్తి ఉండుట అవసరం. ఇండియా పాకిస్తాన్ రక్షణకు పరస్పరం అవినాభావ సంబంధం ఉన్నది. ఉభయ అధినివేశముల రక్షణ ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నది. నిజమునకు భారతదేశ పశ్చిమ సరిహద్దు పాకిస్తాన్ గాదు, పాకిస్తాన్‌కు యింకా అవతలనే యీ సరిహద్దు ఉన్నది. అలాగే భారతదేశ తూర్పు సరిహద్దు అస్సాంకు అవతలనే. భారతదేశం పాకిస్తాన్‌తో మైత్రికలిగి ఉండవలెను. ఆ మైత్రి సబ్ ఫెడరేషన్ ద్వారా సాధ్యం కావచ్చు.

ఇండియా పాకిస్తాన్ పరస్పరం సంబంధం లేని ప్రత్యేకరాజ్యములుగా మనగలుగుట, యీనాడు గాకపోయినా, మరెన్నడైనా అసాధ్యం కావచ్చు. మతతత్వము నకు అతీతమైన సార్వజనీన రాజ్యం అనే సూత్రమునకే ఎక్కడలేని ప్రాధాన్యత యివ్వడం జరుగుతున్నది. ప్రాచీన భారత సంప్రదాయములను, సంస్కృతి పాడు చేయకుండా చూడవలెను. రాజకీయముల్లో అత్యధికంగా మతతత్వమును చొప్పించవలెనని నా తలంపు గాదు. ఎలాగైనాసరే, విశిష్టమైన సంస్కృతిని కాపాడవలెనని నా కోరిక" అని తిరుమలరావుగారనిరి.

"భారతదేశము ఇంకా బ్రిటిష్‌వారిని చంటిబిడ్డవలె ఆశ్రయించుకొని ఉండడం తగదు. వారి కామన్వెల్తుకూటంలో స్థిరముగా చేరియుండుట ప్రమాదకరము. ప్రపంచశాంతి సంస్థాపన విషయములో భారతదేశము నిర్వహింపవలసిన ప్రత్యేక బాధ్యత కొంత కలదు. బ్రిటిషు సామ్రాజ్యము చాల పెద్దదనే అనుమాను అమెరికాకు అంతర్గతంగా ఉంది" అని మొసలికంటి తిరుమలరావుగారనిరి.

కేంద్ర ప్రభుత్వం ఎక్కువ అధికారము కలిగి బలిష్ఠంగా ఉండినట్లయితే, రాష్ట్రప్రభుత్వాలు తక్కువ అధికారాలు కలిగి దుర్బలంగా ఉండగలవు. రాష్ట్రాలు తమ ఆర్థిక సంపదను వృద్ధి చేసుకొనుటకు తగినంత అధికారబలమును కలిగియుండవలెను.

పాకిస్తానుతో భారతదేశము సఖ్యతను పెంపు చేసికోవలెను. భారతదేశ రక్షణకు పాకిస్తానుకు పడమరగానున్న దేశాలే భారతదేశ సరిహద్దులుగ భావించవలెను. అస్సాముకు తూర్పుగానున్న సరిహద్దులే తూర్పుపాకిస్తాన్ సరిహద్దులుగా ఎంచబడవలెను. కనుక పరస్పర సంరక్షణార్థమై పాకిస్తానున్నూ భారతదేశ ప్రభుత్వమున్నూ ఒక సమాఖ్యగా ఏర్పడవలెను. ఉభయ రాజ్యాలు పరస్పర మైత్రికి ఒడంబడికలు వ్రాసుకోవలెను. ఈ రెండు రాజ్యాలు భిన్నమార్గాలలో భిన్నముఖంగా వ్యవహరించుటకు సాధ్యంకాని పరిస్థితి ఏర్పడును. భారతప్రభుత్వము హిందూ రాజ్యంగాని మరే మతమునకు చెందిన రాజ్యంగాని కాదనియు అన్ని మతాల వారికి చెందిన రాజ్యమనియు చెప్పవచ్చును.

కాని, యీ భారతఖండంలో అనాదిసిద్ధంగా వర్ధిల్లిన హిందూమత విజ్ఞానమును రక్షించి పెంపొందింపగల ప్రభుత్వముగా క్రొత్తరాజ్యాంగము వర్తించవలెను.

రాజా బహాదూరు

మత్స్యసంస్థాన సమితి తరపున మాట్లాడుచు రాజాబహాదూరు ఇట్లుచెప్పిరి. ఆయా సంస్థానాల కూటములకు అధిపతులైన రాజప్రముఖులను గవర్నరుగా చేయవలెను. ఈ సంస్థాన ప్రభువుల ఆధిపత్యమును పూర్తిగా తొలగించుటకు రాజ్యాంగ విధానంలో నిబంధనలుండవలెను. ఎగువ శాసనసభలు అనేది లేకుండా చేయవలెను.

యన్. జి. రంగాగారు

దేశ స్వాతంత్ర్యమునకై గాంధీమహాత్ముని నాయకత్వమున అపారముగా త్యాగములు చేసిన త్యాగమూర్తుల సంస్మరణ యీ ముసాయిదా పీఠికలో లేకపోవుట శోచనీయము వారి త్యాగముల్లనే నేడు మనము ఇక్కడ సమావేశమై నూతన రాజ్యాంగమును నిర్ణయించుటకు పూనుకొనగల్గుచున్నాము. కాబట్టి ఆ త్యాగమూర్తుల త్యాగమును ఈ రాజ్యాంగ విధానములో స్మరించవలెను. గ్రామ పంచాయితీలను నిరసించుచు డా॥ అంబేద్కరుగారు చెప్పిన విషయములు గర్హింపదగినవి. అంబేద్కరుగారు ఇతరదేశాల చరిత్రలను చదువుటలో చూపిన శ్రద్ధలో సగంశ్రద్ధనైనా చూపి భారతదేశ చరిత్రను చదివియుండినయెడల వారు అటువంటి మాటలను పల్కియుండేవారు కారు - గ్రామములకుగాని, కొన్ని గ్రామాలుకలిసిన గ్రామముఠాలకుగాని స్వతంత్రపరిపాలనా నిర్వహణమునందు శిక్షణ నొసంగుట అవసరము. అట్టి ఏర్పాటు యీ రాజ్యాంగములో నిర్వచింపబడవలెను. కేంద్రప్రభుత్వము బలవత్తరముగా నుండవలెననేపద్ధతి అవలంబించిన యెడల నియంతాధికారము ప్రబలును. ఏకపక్ష ప్రభుత్వమున్నూ సోవియటు ప్రభుత్వపద్ధతియున్నూ అమలులోనికి రాగలవు. రాష్ట్రములకు కేంద్రానికి సమష్టిగా అధికార ప్రపత్తిగల వ్యవహారవిషయముల జాబితా ఎక్కువగా పెరిగినది. రాబోవు 5 లేక 10 ఏండ్లలో ఆ సమష్టి అధికార జాబితాలోని అనేక అంశములు పూర్తిగా కేంద్రప్రభుత్వాధికార విషయములుగా మారిపోగలవు.

భాషారాష్ట్రములు

భాషారాష్ట్రముల నిర్మాణమునుగూర్చి ఒక కమిటీ విచారణ చేయుచున్నది. దాని విచారణ ఇంకా పూర్తికాలేదు. అది ఇంకా విచారణలో ఉండగానే, దాని విషయమై ఇదమిత్థమని మన ప్రధానమంత్రిగాని ఉపప్రధానిగాని, ఈ పరిషత్తులోని ఏ సభ్యుడుగాని పలుకుటకు వీలులేదు. సంస్థానాలకు ప్రత్యేక రాజ్యాంగపరిషత్తులుండవలసిన అగత్యంలేదు. అవికూడా యీ ముసాయిదాలోని రాష్ట్ర ప్రభుత్వాల ప్రభుత్వపద్ధతినే అనుసరించవలెను. మహమ్మదీయులకు ప్రత్యేకస్థానము లుండుటగాని, ఎగువ శాసనసభలేవి ఉండుటగాని శ్రేయస్కరంకాదు. అట్టి పద్ధతులు దేశాభివృద్ధికి ప్రతిబంధకములు.

అనంతశయనం అయ్యంగారు

గ్రామ పంచాయితీల విషయమై డా॥ అంబేద్కరుగారు మాట్లాడకుండా ఉండవలసినది. యీ వాదతర్కములకు, తుపానుకు ఆయన అవకాశము కల్పించియుండవలసినదికాదు. మనదేశప్రభుత్వ చక్రమంతయును గ్రామ పంచాయితీలమీద ఆధారపడి తిరుగుచుండవలెను. 5 సం॥లకొకసారి గ్రామస్థులు తమ పంచాయితీ సభ్యులను ఎన్నుకొనుచున్నారు కాని, వారికి స్వపరిపాలనా శిక్షణమునకు అవకాశమేమియులేదు. ప్రతిపౌరుడును యీ రాజ్యంలో జీవనోపాధిని కలిగియుండుటకై ఒక ప్రాతిపదిక హక్కును కలిగి యుండవలెను. అట్టి హక్కు విషయమై ప్రాతిపదిక సార్వజనిక హక్కుల నిర్వచనములో ప్రస్తావింపబడలేదు. దేశములో ప్రయివేటు ఆసాములు ఉత్పత్తిచేసెడి వస్తుసామగ్రిని ప్రభుత్వమువారే ఉత్పత్తి చేయుటకువీలుగా ప్రయివేటు ఆసాముల యంత్ర ప్రతిష్ఠాపనలనుగాని, ఆస్తిపాస్తులనుగాని ప్రభుత్వము తీసికొనగల్గుటకు వీలుండవలెను. రష్యాలో అనుసరింపబడు అట్టి సోషలిస్టు పద్ధతులను ఇక్కడకూడా అనుసరించుటకు అవకాశములను రాజ్యాంగ విధానములో కల్పించవలెను. కమ్యూనిస్టు సిద్ధాంతములు మనదేశ సరిహద్దులలోనికి వ్యాపించుచున్నవి. కనుక, ఆర్థికంగా మనము ప్రజాస్వాతంత్ర్యమును యీ రాజ్యాంగ విధానంలో చూపించవలెను. మనమీదికి వచ్చుచున్న కమ్యూనిజమును మనము అరికట్టజాలము.

రోహిణీకుమార్ చౌదరి (అస్సాం)

అస్సాముకు ఆదాయమునకు మించిన ఖర్చుకలదు. దీనికి ఆర్థికసహాయం కేంద్ర ప్రభుత్వం చేస్తున్నది. అస్సామునొక్క ఆర్థికావసరములుగూర్చి యీ రాజ్యాంగంలో నిర్ణయించవలెను. అస్సాం అధ్వాన్నస్థితిలోనికివస్తే భారతదేశమంతా అధ్వాన్నము కాగలదు. అది సరిహద్దులో ఉన్న రాష్ట్రము. అస్సాముశాసనసభలో వివిధ వర్గములకు యివ్వబడిన ప్రాతినిధ్య ప్రమాణములను గమనించినయెడల, అధికసంఖ్యాకవర్గమే దుర్బలమైన అల్పసంఖ్యాక వర్గముగా వర్తించవలసి వచ్చును. కేంద్ర శాసనసభలో స్త్రీలకు ప్రత్యేక నియోజకవర్గము లుండవలెను.

రేణు కారే

కేంద్రప్రభుత్వపు బడ్జెటులో ఒక నిర్ణీత మొత్తమును ప్రజా గో, గ్యాభివృద్ధికి విద్యాభివృద్ధికి విధిగా వినియోగించవలెననే నిబంధన ఉండవలెను. చైనాలో యీ పద్ధతి అవలంబింపబడుచున్నది. అల్పసంఖ్యాక వర్గములకు సభ్యత్వ స్థానములను ప్రత్యేకించుటవల్ల ప్రజల మనస్తత్వములలో చెడమార్పులు కలుగును. 15 సం॥ వరకు యీ విధంగా స్థానములను ప్రత్యేకిస్తే అటుతర్వాతకూడా ప్రత్యేక స్థానముల అవసరమేర్పడును. స్త్రీలకు ప్రత్యేక నియోజకవర్గా లుండకూడదు. భాషాప్రయుక్త రాష్ట్రములను కల్పించుట దేశానికి అపర్థదాయకము.

ఘనశ్యామసింగు, గుప్తా

హిందూస్తానీ అనే ప్రత్యేకభాష దేశంలోలేదు హిందీగాని, ఉర్దూగాని ఉన్నది. ఆ రెండుభాషలకే హిందూస్తానీ అనే పేరునువర్తింపచేయుచున్నది.

గాంధిమహాత్ముని దృక్పథంతో యీ రాజ్యాంగమును పరిశీలించుటయే ఉత్తమమైన పరిశీలన. కాని ఆయన చెప్పిన ధర్మసూత్రములు ఎక్కడాయీరాజ్యాంగ విధానపుముసాయిదాలో కన్పించుటలేదు.

ప్రభుత్వమువారు ఏ హేతువునయినను నిరీ కొన్నప్పుడు నష్టపరిహారం యివ్వడం చాలా అసాధ్యమైన విషయం. అనేక యంత్రపరిశ్రమలను స్వాధీనంచేసి కోవలసి వచ్చును. వానికి నష్టపరిహారం గవర్నమెంటు యివ్వలేదు. వాటిని తీసికొనసూలేదు. అల్పసంఖ్యాకవర్గాలకు సభ్యత్వ స్థానాలు ప్రత్యేకింపబడరాదు.

పోలీసు సాహెబు

రాజకీయ భాషగా ఇంగ్లీషు మాత్రమే ఉండవలెను. ఏ పౌరునైనను న్యాయవిచారణలేకుండా నిర్బంధములో ఉంచుటకూడదు. అట్టి నిర్బంధ శాసనములను చేయుటకు శాసనసభలకు అధికారముండకూడదు.

భారతిగారు: పారసీలు, క్రయిస్తవులు ప్రత్యేక ప్రాతినిధ్యం కావలెనని కోరుట లేదు. ఇతర అల్పసంఖ్యాక వర్గములు కూడా విధిలేక గత్యంతరం లేక ప్రత్యేక ప్రాతినిధ్యం తమకు అక్కరలేదని కోరవచ్చును. కాని, ఉద్యోగులలో అల్పసంఖ్యాక వర్గములకు ప్రత్యేక ప్రాతినిధ్యం కొన్ని ఏండ్లపాటు ఉండాలి. ఎన్నికల కాలమందు అక్రమాలు జరుగుచున్నవి. కనుక ప్రతివోటరు తనవోటునుకూడాదీనిని కొనిరావలెననే నియమము ఉండాలి.

కిషోరు మోహన త్రిపాఠీ గారు: చటిస్గఢు సంస్థానమును మధ్య పరగణాలలో చేర్చవలెను. వ్యవసాయాభివృద్ధిని కేంద్ర వ్యవహార విషయముగా నిబంధించవలెను.

జాతీయ గీతం

విశ్వంభర్ దయాళుగారు మన జాతీయ గీత మేదో, మన జాతీయపతాక మేదో రాజ్యాంగ చట్టములో నిర్వచింపవలెను. వందేమాతర గీతము జాతీయ గీతంగా 50 ఏండ్లనుంచీ ఉపయోగింపబడెను. దానినే జాతీయగీతంగా స్వీకరింపవలెను. మన రాష్ట్రభాష స్థిరంగా ఏర్పడేవరకు ఇంగ్లీషును కూడా రాజకీయ వ్యవహారభాషగా ఆమోదించవలెను. దేవనాగరిలిపితో హిందీ భాషయే జాతీయభాష కావలెను. ఆయా రాష్ట్రాలలో మాత్రము రాష్ట్రీయభాషలే వ్యవహార భాషలుగా ఉండవలెను.

బ్రిజేశ్వర ప్రసాదుగారు: స్వపరిపాలిత రాష్ట్రములున్నూ భాషారాష్ట్రములున్నూ కావాలనేవారు ప్రాతకాలపు ధోరణిలో మాట్లాడుచున్నారు. వీటిమూలంగా పాకిస్థానువంటి భిన్నరాజ్యాలుగ దేశంచీలిపోగలదు. కేంద్ర ప్రభుత్వము బలవత్తరముగా నుండవలెను. మూడో ప్రపంచ సంగ్రామం రానున్నది. బలవత్తమమైన కేంద్ర ప్రభుత్వం లేకపోతే దేశం దెబ్బతింటుంది. అట్టి కేంద్ర ప్రభుత్వాధికారం పటేలు నెహ్రూలవంటి వారి చేతులలో ఒప్పగించాలి. ప్రజాస్వామ్య పద్ధతి మన దేశానికి తగదు. ప్రజాస్వామ్య పద్ధతులను పరిత్యజించకుండా, ఈ సభలో సభ్యులందరూ వ్యర్థాలాపములు చేయుచున్నారు. (ప్రసాదుగారు ఈ మాటలు చెప్పినప్పుడు సభలో అందరూ కడుపుబ్బ నవ్విరి.)

ఎం. సత్యనారాయణ గారు:—ఈ రాజ్యాంగములో స్వదేశాభిమానం కంటె అన్యదేశ రాజ్యాంగముల యెడ గల అభిమాన మెక్కువగా చూపబడెను. హిందూస్తానీ భాషనే దేవ్వరు ప్రాంతీయ లిపులయందు వాడుకొనవచ్చును. అట్టి సిన్న విధ్ధలలో ఉండే హిందూస్తానీ రాజకీయ భాషగా ఉండాలి.

సురేశ చంద్ర మజుందారుగారు:—భారతదేశ పూర్వచరిత్ర పరిశీలిస్తే దేశము మహోచ్ఛదశ ననుభవించిన కాలములందు కేంద్ర ప్రభుత్వము బలవత్తమమై యుండెను. అట్టి కేంద్రాధికారం భిన్నస్వరూపములను పొందవచ్చును. ఈ కాలానికి తగినటుగా బలవత్తరమైన కేంద్ర ప్రభుత్వమేర్పడవలెను. భాషాప్రయుక్తరాష్ట్రము లేర్పడినవనే తప్ప ఆయారాష్ట్రముల వృద్ధిలోనికి రావు. కాని ప్రస్తుతం యీ విషయమై సంఘర్షణలు లేకుండా, ఈ భాషారాష్ట్ర నిర్మాణమును 10 ఏండ్లవరకు వాయిదావేయుట మంచిది. హిందీని దేశభాషగా చేయవచ్చు. కాని ఆ విషయములో నిర్బంధించుట మంచిది కాదు. ప్రజలకు ఆయుధములను ధరించే హక్కును ప్రాతిపదిక హక్కుగా అంగీకరించి యీ రాజ్యాంగములో నిర్వచించవలెను.

హుస్సేను యీమాము:—ప్రజలే యీ రాజ్యాంగానికి సర్వాధికారులు అనే విషయమును యీ రాజ్యాంగంలో నిర్వచించలేదు. అది ఒకలోపం. దేశస్వాతంత్ర్యానికి పోరాడినవారు ఆయారాష్ట్రములలోని ప్రజలుకాని, రాష్ట్రములకంటె, సంస్థానాలకు యీ రాజ్యాంగంలో ఎక్కువ అధికార బాధ్యతలు ఒసంగబడినవి. సంస్థాన ప్రజలవద్ద కేంద్ర ప్రభుత్వం ఆదాయపు పన్ను వగైరా పన్నులను కూడా వసూలు చేయుటకు వీలులేకుండా యీ రాజ్యాంగచట్టం తయారు అయింది. రాష్ట్రాల ప్రభుత్వ విధానానికి సంస్థానాల ప్రభుత్వ విధానానికి తేడా యుండకూడదు.

పండిత మకుట బిహారీలాల్ భార్గవా: అజ్మీరు మీరారువంటి ప్రాంతాలు సరాసరిగా కేంద్రప్రభుత్వ పరిపాలనలోనే ఉన్నవి. వాటికి కూడా స్వపరిపాలనా బాధ్యతలుగల ప్రభుత్వ విధానం ఉండవలెను. ఈ విషయమై పరిశీలించుట కొక కమిటీ నియమింపబడెను. ఆ కమిటీ సిఫార్సుల ప్రకారం యీ రాజ్యాంగమును మార్చవలసియుండెను కాని మార్చలేదు.

పత్రికా స్వాతంత్ర్యం

యస్. వి. కృష్ణమూర్తిరావుగారు: ఈ రాజ్యాంగచట్టపు 8 వ క్లాజులో చేయబడిన నిర్వచనము బాగా అనుసరించవలెను. పత్రికా స్వాతంత్ర్యము నొక ప్రాతిపదిక హక్కుగా ప్రజలకు యివ్వవలెను. అట్టి నిబంధన అమెరికా సంయుక్తరాష్ట్రముల రాజ్యాంగములో కలదు. పత్రికా స్వాతంత్ర్యములను నిరోధించెడి శాసనములను ప్రభుత్వము చేయరాదనే నిబంధన ఉండవలెను. మత ప్రచారమును చేసికొనుటకు స్వాతంత్ర్య ముండవలెనను నిబంధన అనవసరం. ఇది ఏ మతసంఘమునకు సంబంధించిన ప్రత్యేక రాజ్యంకాదు. కుటుంబ పవిత్రతను కట్టుబాట్లను చెడకుండా గ్యారంటీ చేయడమునకనే నిబంధన ఉండవలెను.

భాషారాష్ట్రములను ఏర్పాటుచేస్తే విద్వేషాలు విభేదభావములు యెంతమాత్రము ప్రబలముకావు. భిన్నభావలకలగాపులగం రాష్ట్రాలు దేశానర్థదాయకములు. హిందీ నాగరలిపితో దేశభాషగా ఉండాలి. ప్రజలు దీనిని నేర్చుకొనుటకు వ్యవధి యివ్వాలి.

గాంధీ ఆదర్శములు

యస్. మాధవరావుగారు (రాజ్యాంగ చట్టపు రచనా కమిటీలో వీరు సభ్యులు): ఎవరితత్వం ఎవరి ఆదర్శం వారిది. గాంధి ఆదర్శములను యీ రాజ్యాంగ చట్టము అనుసరించలేదని కొందరు ఆక్షేపించిరి. అన్ని విషయములలోను అనుసరించవలెనని వారు వాదిస్తారా?, సైన్యాలుఉండకూడదని వారు వాదిస్తారా, శాసనసభలు అక్కరలేదంటారా? శాసనసభలలో వృథా కాలక్షేపం జరుగుచున్నదని గాంధీజీ ఒకప్పుడు చెప్పియుండెను.

న్యాయసభలు అక్కరలేదనియు, లోపాయికారీ పంచాయితీ పద్ధతులే ఉండవలెనని వాదిస్తారా? ప్రభుత్వోద్యోగులు ఎవరైనాసరే నెలకు యీ 500 మించి జీతాలు పుచ్చుకోరాదని వాదిస్తారా? ఈ రాజ్యాంగపరిషత్తువారు ఏమని మొట్టమొదట తీర్మానించియుండిరో ఆ తీర్మానమునే అనుసరించి యీ రాజ్యాంగ చట్టము తయారుచేయబడెను. రాష్ట్ర శాసనసభల అధికారాలు, కేంద్ర శాసనసభల అధికారములు న్యాయసభల అధికారములు ఈ విషయములను రాజ్యాంగ చట్టములో పొందుపరచవలెనని యీ పరిషత్తు కోరెను. ఆప్రకారంగా చేయబడెను. గాంధీ సిద్ధాంతములను దేనిని ఈ చట్టంలో పొందుపరచవలసినదిగా మొట్టమొదట యీ పరిషత్తు కోరెను?, అట్టి వాటిలో ఏవి యిందులో పొందుపరచలేదు అని నేను మిమ్ములను ప్రశ్నించుచున్నాను. ఈ పరిషత్తువారు మొదట చేసిన తీర్మానంలోనే గాంధి సిద్ధాంతములను స్వీకరించి యుండవలసినది. యెడల ఆ విషయం. కేంద్ర ప్రభుత్వాధికారములుగాని రాష్ట్రాల అధికారములుగాని గాంధీచెప్పిన రామరాజ్యమువలె లేదని కొందరు కాంగ్రెసువాదులు ఆక్షేపించుచున్నారు. గాంధీతత్వం అనుసరించలేదనే ఆక్షేపణ యీ రాజ్యాంగ రచనా కమిటీ విషయములో చెప్పటకు వీలులేదు. ఈఆక్షేపణలను ఎవరి విషయములో చెప్పవలెనో వారి విషయమై చెప్పి వ్యాఖ్యానం చేయవలెను.

రాష్ట్ర శాసనసభకు ఎన్నికలు గ్రామ పంచాయితీలనుండియే జరుగవలెనని యీ పరిషత్తు సభ్యులు కొందరు నిర్ణయింపవచ్చును - అట్టి ఎన్నికపద్ధతి కావలెనంటే ఇందులోని ఒకటి రెండు నిబంధనలను సవరిస్తే చాలును. కాని గ్రామ పంచాయితీలను గ్రామాలను రాజకీయ వివాదములలోనికి దింప మగునేమో యని నేను సందేహిస్తున్నాను. అందువల్ల గ్రామస్వపరిపాలనమే భ్రష్టముకావచ్చును.

కేంద్ర ప్రభుత్వమునకు ఎక్కువ అధికారాలు యివ్వబడినవనుచున్నారు. నాకు కూడా అదేవిధంగా తోచుచున్నది కాని, కావలసినమార్పు ఇప్పుడు మనము చేయవచ్చును.

సర్ మహమ్మదు సాదుల్లా గారు (రాజ్యాంగ రచనాకమిటీలోని మరొక సభ్యుడు) సభ్యుల ఆక్షేపణలకు ప్రత్యుత్తరమిచ్చుచు ఇట్లు చెప్పెను. రాజ్యాంగ రచనా కమిటీ తనకివ్వబడిన అధికారాన్ని మించి యిందులో నిబంధించినది ఏమీలేదు. లక్ష్య నిర్వచన తీర్మానములో చెప్పబడిన సూత్రములనే అనుసరింపబడెను. ఆ లక్ష్య నిర్వచనము నతిక్రమించి రాజ్యాంగ మూసనకమిటీ ప్రవర్తించినదని ఏ సభ్యుడున్నూ ఆక్షేపించలేదు. ప్రపంచములో గల రాజ్యాంగచట్టములన్నింటిని పరిశీలించి దీనిని రచించడమైనది. ఇది అతుకుల బొంత అని కొందరు అన్నారు. కాని చాలా అందమైన అతుకులబొంత ఈముసాయిదాలో కావలసిన మార్పులు చేయవచ్చును. కేంద్ర ప్రభుత్వపు అధికారంక్రింద నున్న ప్రాంతాలను గూర్చి ఒక కమిటీ తయారుచేసిన సిఫారసులను మేము అనుసరించలేదనుచున్నారు, కాని ఆమాట నిజంకాదు. మేము ఆ నివేదికను పరిశీలించితిమి. కాని ఆ నివేదికలోని సిఫార్సులు మాకునచ్చలేదు. అందువల్ల ఆసిఫార్సులను విడిచిపెట్టితిమి, ఆ విషయమును యీపరిషత్తువారే నిర్ణయించవలెను. ఢిల్లీలో జనసంఖ్య 20 లక్షలు దీనినొక ప్రత్యేక రాష్ట్రంచేస్తే, 10 లక్షలకంటె తక్కువ జనసంఖ్యగల అజ్మీరు మీర్వారు సంగతి ఏం చేయాలి? 2 లక్షలు మాత్రమే జనసంఖ్యగల కూర్గుకూట ఏమిటి? కనక యీవిషయములను రాజ్యాంగపరిషత్తువారే నిర్ణయించవలెనని విడిచిపెట్టుటలో తప్పేమిటి?

ఖజానావ్యవహారముల ప్రత్యేక కమిటీ చేసిన సూచనలలో నూటికి 95 పాళ్లు మేము యీ రాజ్యాంగవిధాన రచనలో అనుసరించితిమి. అనుసరింపలేదని ఆక్షేపించ వీలులేదు. కొన్ని అంశాల విషయములో మాత్రము ఆ కమిటీ సూచనలను మేము ఆమోదించలేదు. వాటిని ఆమోదిస్తే నష్టపడిపోయిన అస్సాం, ఒరిస్సా వంటి రాష్ట్రాలు నష్టపడగలవు.

సాదుల్లాగారి ఉపన్యాసం ముగిసిన పిమ్మట రాజ్యాంగవిధానపు ముసాయిదాను సభవారు పరిశీలించవలెనని కోరుచు డా॥ అంబేద్కరుగారు ప్రతిపాదించియుండిన తీర్మానము ఆమోదింపబడెను.

సభ తిరిగి సోమవారము ఉదయము 10 గంటలకు సమావేశమగును. రాజ్యాంగచట్టమును క్లాజులవారీగా విమర్శించి చర్చించుట కుపక్రమించబడును.

అధినివేశముల స్నేచ్ఛాస బంధం

(1-వ పేజీ తరువాయి)

సిద్ధమైన లక్షణం. అధినివేశ రాజ్యకూటమి ఇంకా సజీవంగానే ఉన్నదని దీనివల్ల నిరూపణ అవుతున్నది.

లండన్‌లో ఇటీవల నూతన అధినివేశ రాజ్యాల ప్రధాన మంత్రులు ముస్లిమేతరులైన అధినివేశరాజ్యాల ప్రధానులనుసమానభాగాలలో కలుసుకొని సంపత్సంపదలన్నీ కూలంకషంగా చర్చించిరి. కామన్వెల్తులోని వివిధరాజ్యముల మధ్య, లక్ష్యముల విషయంలో ఎంతి ఐకమత్యం ఉన్నదీ ఈ సమావేశంలో వెల్లడి అయినది. ప్రతిరాజ్యముతోటి అధినివేశరాజ్యముల యోగక్షేమములకు అనుగుణముగా తన జాతీయ విధానములను నిరూపించుకొనవలెనని ఈ సమావేశములో నిర్ణయింపబడెను. ఒకే కుటుంబంలోని వారందరూ తమలో తాము కలుసుకొని విషయాలన్నీ ముఖాముఖిగా చర్చించుకున్నట్లు, అధినివేశరాజ్యముల ప్రతినిధులు కూడా లండనులో సంప్రతింపులు జరుపుకొనిరి. అధినివేశ రాజ్యముల మధ్య నెలకొని ఉన్న ఈ సహకారభావమును మనం యావత్ప్రపంచం మీద పరివ్యాప్తం చేయగల్గినట్లయితే, సుస్థిరశాంతికి పునాదిని వేసిన వారం అవుతాము అధినివేశరాజ్యకూటమి, కొన్ని సర్వతంత్ర స్వతంత్రమైన రాజ్యముల స్వేచ్ఛా సమ్మేళనమే గాని ఉపగ్రహరాజ్యాల నిర్బంధ సంబంధం కాదు. అనేక జాతులకు అనేక మతములకు చెందిన ప్రజలు కామన్వెల్తులో ఉన్నారు. ఈ వైవిధ్యంలోనే 'ఒక ఏకత్వము' సానుభూతి అనుస్యూతంగా ఉన్నది." తన జీవితకాలంలో అధినివేశ రాజ్యకూటమిలో అనేక పరిణామములు సంభవించినవని చెబుతూ అట్లీ ఇలా అన్నాడు:—"అధినివేశరాజ్యములను వలస రాజ్యములనీ, అధీనరాజ్యములనీ పిలిచిన రోజులు నాకు ఇంకా జ్ఞాపకం ఉన్నవి. ఆ రోజులలో సామ్రాజ్యం అనే మాట తప్ప అధినివేశరాజ్యం అనే మాట యెవ్వరూ ఎరుగరు. బ్రిటన్ తన రక్షణకు కావలసిన సన్నాహాలు తాను చేసుకోక తప్పదని అట్లీ ఉపన్యాస ప్రారంభంలో చెప్పెను. "ప్రపంచంలో ఇప్పుడు సంక్షోభం లేవదీయాలని చూస్తున్న వారు చాలామంది ఉన్నారు. ఐక్యరాజ్య సమితికి ప్రపంచ శాంతిని సంరక్షించగల అధికారంగాని శక్తిగాని ఇంతవరకూ చేకూరలేదు." అందుచేత బ్రిటన్ ఆత్మరక్షణకు సన్నాహాలు చేసుకోక తప్పదు. ఉత్తర అట్లాంటిక్ రక్షణ ఒడంబడిక సూత్రాలకు అమెరికా కెనడాలు పశ్చిమ యూరప్ రాజ్యాలూ ఆమోదించినవని చెప్పి అట్లీ ఇలా అన్నాడు: "యూరప్ వ్యవహారములలో మాకు ఎంత ఆసక్తి ఉన్నా, కామన్వెల్తుతోనూ, సామ్రాజ్యంతోనే మాకు యెక్కువ దగ్గర సంబంధం ఉంటుంది."

చైనా రాజధానిపైకి దండయాత్ర

(1-వ పేజీ తరువాయి)

మూడు మార్గాలగుండ దూసుకున్నవి. ఇది నాంకింగ్ రైలుమార్గముపై వున్న మరొక ప్రధాన రక్షణస్థానము. మూడు రోజుల పాటు అతిఘోరమైన యుద్ధము జరిగిన పిమ్మట లింపెంగ్ పతనమైనది.

నాన్‌కింగ్ భవిష్యత్తుపై విదేశీయుల జోశ్యము

చాంగ్ కై షెక్ ప్రభుత్వ రాజధాని నాన్‌కింగ్ ఈ సంవత్సరాంతములోపుగా కమ్యూనిస్టుల హస్తగతము కాగలదని విషయజ్ఞులైన విదేశీపరిశీలకులు జోశ్యము చెప్పుచున్నారు.

అంతర్యుద్ధ పరిణామములను గురించి సర్వత్రా ఏకాభిప్రాయమే కనబడుచున్నది. కాని, కూమింటాంగ్ ప్రభుత్వ భవిష్యత్తుపై మాత్రము పరిపరి అభిప్రాయములు వినవచ్చుచున్నవి నాంకింగ్‌కు పతనానంతరము ప్రభుత్వాధికారము కొనసాగించవలెనని ప్రభుత్వం క్యాంటన్‌కు తరలిపోవునని కొందరి వాదన.

[illegible] తన ప్రభుత్వమును [illegible] కాంటన్ [illegible] గాని [illegible] దక్షిణ [illegible].

ప్రభుత్వ నిష్క్రమణతో నాంకింగ్ లో [illegible] ప్రజలు భయపడుచున్నారు. రాజధాని కమ్యూనిస్టుల వశమైనను భావముకంటె, అప్పుడు ఏర్పడగల అరాచకము వల్లనే ఎక్కువగా [illegible] కలవరపడుచున్నారు.

ఈ [illegible] లంచములు [illegible] నంకింగ్-షాంఘై [illegible] కలవరం [illegible] ఆహారపదార్థముల ధరలు విపరీతముగ పెరిగి, అవి కొన్ని [illegible] పోవచ్చు.

నాంకింగ్‌లోని విదేశ రాయబారులు మాత్రము ఏమంత భయపడుటలేదు. వంద మంది బ్రిటిష్‌వారిలో సగంమంది 700 మంది ఇక్కడ వున్నారు.

హ్సుచౌకు 60 మైళ్లు [illegible] లింపెంగ్, పెద్ద సైనిక [illegible] ప్రభుత్వసేనల రక్షణ [illegible] భిన్నాభిన్నమైనవి. పశ్చిమ దిశనుండి జనరల్ ల్యూపోచెంగ్ [illegible] కమ్యూనిస్టుసేనలు [illegible] 40 మైళ్ళ దూరమునకు చేరగలిగినవి.

[illegible] ప్రభుత్వసేనలు [illegible] తెలుపుచున్నవి. [illegible]

[illegible] అమెరికా [illegible] కొరకై [illegible] సహాయ [illegible] చైనా ప్రధాన నగరములన్నిటిలో [illegible] అమెరికా [illegible] ప్రకటించుచున్నారు. అనేక వేల టన్నుల అమెరికన్ [illegible] బియ్యము [illegible] షాంఘై, నాంకింగ్, కాంటన్ నగరములకు [illegible] ఈ ప్రతినిధివర్గము ఇటలీలో [illegible] ఎక్కువ శ్రద్ధగా [illegible] చేయుచున్నదని [illegible].

మార్షల్ పథకము [illegible] బుల్లిట్ విమానములో నేడు వాషింగ్టను నుంచి చైనాకు బయలుదేరినారు.

[illegible] చైనాకు [illegible] 40 కోట్ల డాలర్ల [illegible] గలరు. విలియం బుల్లిట్ [illegible].

అమెరికా సహాయముపై సంప్రతింపులు

వాషింగ్టన్, నవంబరు 9: [illegible] అధికముగ ఆర్థిక సైనిక సహాయము అందజేయు సమస్యపై అమెరికా ప్రభుత్వముతో సంప్రతించుచున్నట్లు ఇక్కడ చైనా రాయబార కార్యాలయము ప్రకటించుచున్నది. ఇదివరలో చైనా విదేశీమంత్రి వాంగ్ షి చీ ప్రారంభించిన రాయబారములనే తాము కొనసాగించుచున్నామనిరి. ఎంత సహాయము [illegible] ఇంకా తెలుపలేదు.

నాన్‌కింగ్‌ నుండి [illegible]

నాంకింగ్, నవంబరు 9: [illegible] నాంకింగ్ [illegible] విమానముల మీద [illegible] పోవుచున్నారు. [illegible] ప్రభుత్వోద్యోగుల బంధువులు, వ్యాపారస్థులు, వారి కుటుంబములు వున్నారు. [illegible] మాత్రము ఎవరులేరు.

చైనా ప్రభుత్వము బంగారు నాణెములు [illegible] చేయుటకు ఆలోచించుచున్నట్లు తెలియుచున్నది. [illegible] బంగారు [illegible] ఇటీవల అమలు పరచిన ద్రవ్య సంస్కరణ విధానమునకు స్వస్తి చెప్పవలెనన్నారు.

[illegible] ప్రకటించుటకు ప్రభుత్వము నేడు ప్రారంభమైనది.

[illegible], నవంబరు 9: ఈ [illegible] 75 [illegible] ప్రజలు [illegible] సమర్పించుకొనుటకై [illegible].

ఇటలీ రిపబ్లిక్ వార్షికోత్సవ సందర్భమున ఢిల్లీలోని ఇటాలియన్ ప్రతినిధి కౌంటెస్ డీ కర్‌బియో నివాసమున గత గురువారమునాడు విందుజరిగినప్పుడు గవర్నర్ జనరల్ రాజాజీకి ఆమె స్వాగతమిచ్చుచున్న దృశ్యము.

చిరకాలమునకు పునస్సమావేశమైన భారత రాజ్యాంగపరిషత్ సభ్యులు ఒకరినొకరు అభివందించుకొనుచున్న దృశ్యం; అనంతశయనం అయ్యంగారు, జగ్జీవన్‌రాం, డా॥ శ్యాంప్రసాద్ ముఖర్జీగారలు చిత్రములో కానవచ్చును.

బళ్ళారిజిల్లా కలెక్టరు కె. ఎన్. అనంతరామన్ (ఐ. సి. యస్.) గారి సతి శ్రీమతి పార్వతి అనంతరామన్‌గారు రాయదుర్గలో ప్రసూతిభవనమునకు ఇటీవల శంకుస్థాపన జరుపుచున్న దృశ్యము.

జపాను యుద్ధనేరస్థులపై తీర్పు

టోక్యో, నవంబరు 8 : అంతర్జాతీయ యుద్ధవిచారణసంఘమువారు 25 మంది జపాను యుద్ధనాయకులపై తీర్పు చెప్పుచు, హిదేకో టోజోను జపానుకుట్రకు ముఖ్యకారకుడుగా తీర్పుచెప్పిరి. టోజో యుద్ధకాలములో జపాను ప్రధానిగానుండి ఇండియానుంచి ఆస్ట్రేలియావరకును, న్యూజీలండుతో కలసిన భూభాగమును జయించుటకుగాను జర్మనీ, ఇటలీ, జపానుల కలయికకు కారకుడయ్యెను.

మిలిటరీ గవర్నర్లతో మాంట్‌గోమరీ చర్చలు

ఫ్రాంక్‌ఫర్టు, నవంబర్ 8 : పశ్చిమరాజ్య కూటమి సేనానుల సంఘమునకు అధ్యక్షుడైన ఫీల్డ్‌మార్షల్ వైకౌంట్ మాంట్‌గోమరీ జర్మనీలోని పాశ్చాత్య ఆక్రమిత మండలముల మిలిటరీ గవర్నర్లతో నేడు రహస్య సంభాషణలుజరిపెను. ఏయేఅంశములపై చర్చలుజరిగిందీ మధ్యాహ్నం వెల్లడించబడునని ముందు అనుకున్నారుగానీ తరువాత అట్లు జరుగలేదు.

భారతీయ కళాప్రదర్శనమునకు గవర్నర్ జనరల్ రాజాజీ గత శనివారంనాడు ఢిల్లీ ప్రభుత్వభవనములో ప్రారంభోత్సవము జరిపి కళావస్తువులను పరిశీలించుచున్నారు.

జపాన్‌తో కామన్వెల్తు దేశాల వాణిజ్య ఒడంబడిక

న్యూఢిల్లీ, నవంబర్ 8 : ఆక్రమితజపాను తరఫున మిత్రమండలి సర్వసేనాని ప్రతినిధులు, కామన్వెల్తు రాజ్యముల ప్రతినిధులు, కొన్నిరోజులుగా సంప్రదింపులు సాగించి పర్యవసానముగా వాణిజ్య ఒడంబడికను కుదుర్చుకొనగలిగిరి. ఈ ఒడంబడిక ప్రకారం 1948 జులై 1 నుంచి, 1949 జూన్ 30 వ తేదీవరకు ఆక్రమిత జపానుకు, కామన్వెల్తు రాజ్యములకు మధ్య, 550 లక్షల పౌన్ల వాణిజ్యం జరుగును. అంటే యింతవరకు స్టర్లింగ్ ప్రాంతీయ దేశములన్నింటితోనూ, జపాను సాగించు వాణిజ్యమున ఒకటిన్నరరెట్లు పెరుగునన్నమాట. కామన్వెల్తు దేశములకు జపానుఎగుమతిచేసేవాటిలో సగం వస్త్రములే. ఇందుకు ప్రత్యామ్నాయంగా కామన్వెల్తు దేశములు, జపానుకు కావలసిన, వివిధములైనముడిపదార్థములను సప్లయిచేయును. ఈ ఒడంబడికప్రకారం ఎగుమతి దిగుమతి వాణిజ్యమంతటా స్టర్లింగులోనే జరుగును. ఒకరికొకరు డాలర్లు యిచ్చి పుచ్చుకోవలసిన అవసరం లేదు.

జపాను ఎగుమతులు

160 లక్షల పౌన్లకు తగ్గకుండా బట్టలను, పారిశ్రామిక యంత్రములు, యంత్రభాగములు, ముడిపట్టు, వాగన్లు, కాస్టిక్‌సోడా, రసాయనిక ద్రవ్యములు, కృత్రిమ సిల్కు, ఉన్ని, సిల్కుబట్టలు, కాగితము, కాగితముతో తయారుచేయబడిన వస్తువులు రాకుసిబొగ్గు వీటిని జపాను స్టర్లింగుదేశములకు ఎగుమతి చేయును. స్టర్లింగు ప్రాంత దేశములు ముడిప్రత్తి, ముడియినుము, ఉప్పు ముడిపత్తి, ఆహారధాన్యములు, పెట్రోలియం, రబ్బర్, తగరం, జనపనార, నూనెగింజలు, బొగ్గు, పచ్చిచర్మములు, ఊనినచర్మము, మాంగనీస్, తుక్కు ఉన్ని, జిగురులు నౌకలు మొదలగువాటిని దాదాపు 280 లక్షల పౌన్లదాకా జపానుకు ఎగుమతి చేయును. మిగతా 45 లక్షల పౌన్లు యిప్పటికే జపానుకు ఎగుమతి చేసినవాటిక్రింద జమకట్టబడును.

ఈవ్యాపారమంతా ప్రైవేటుసంస్థలు, వ్యక్తులు, ప్రభుత్వములు సాగించుకొనుటకు ఒడంబడికలో అవకాశం కల్పింపబడెను.

ఈ వాణిజ్య ఒడంబడికకు సంబంధించిన సంప్రదింపులు, కామన్వెల్తు రాజ్యముల ప్రతినిధులకు, ఆక్రమిత జపాను తరఫున మిత్రమండలి సర్వసేనాని తాలూకు ప్రతినిధులకు గత జులైలో టోకియోలో ప్రారంభమైనవి. ఈ సంప్రదింపులలో, ఆస్ట్రేలియా, ఇండియా, న్యూజీలాండ్, దక్షిణాఫ్రికా, బ్రిటన్, బ్రిటిష్ కాలనీలు (హాంకాంగ్ తప్ప) పాల్గొనినవి.

ఈ సంప్రదింపులు ఫలప్రదమగుట చాలా గొప్పవిషయమని, యిన్ని రాజ్యముల ప్రతినిధులు, కలిసికట్టుగా జపానుతో వాణిజ్యరాయబారములు జరుపుట యిదే ప్రథమమని భారత ప్రభుత్వం నేడు ఒడంబడిక కుదిరినట్లు ప్రకటన చేయుచూ తెలిపెను. టోకియోలో భారత లియాజన్ వర్గనాయకుడుగా ఉంటున్న బి. యన్. చక్రవర్తి భారత ప్రభుత్వం తరఫున యీ ఒడంబడికపై చేవ్రాలు పెట్టెను.

పోస్టాఫీసులలో గాంధీ స్మారకనిధి కూపనుల విక్రయము

న్యూఢిల్లీ, నవంబరు 8: గాంధీ స్మారకనిధి కూపనుల అమ్మకము చురుకుగా జరుగుటకుగాను, నవంబరు 1[illegible] నుంచి రు 1, 2, 5 లు విలువ గల కూపనులు అన్ని పోస్టాఫీసులలోనూ, రు 10 లు తదితర విలువలుగ కూపనులు పట్నం, బస్తీలలో గల పోస్టాఫీసులలోనూవిక్రయించబడును.

కొత్త విమాన టపా సర్వీస్

న్యూఢిల్లీ, నవంబరు 8 : కొత్తవిమాన సర్వీసుకు భారతప్రభుత్వము అనుమతిఇచ్చినది. ప్రతిరోజూ రాత్రి 9 గంటలకు ఢిల్లీ మద్రాసు, బొంబై, కలకత్త నగరముల నుండి ఈ విమానములు బయలుదేరి, నాగపూరులోకలుసుకొని, టపాసంచులన్నింను, ప్రయాణీకులతోనూ మరునటి ఉదయమునకు ఢిల్లీ, మద్రాసు, బొంబై, కలకత్తా నగరములకు చేరగలవు. ఈ పద్ధతిన, న్యూఢిల్లీలో రాత్రి 9 గంటలకు వేసిన విమాన టపా ఉత్తరములు మద్రాసు, బొంబై కలకత్తాలకు మరునటి ఉదయమునకు చేరగలవు. ప్రయాణీకులకు కూడా ఇదే సౌకర్యము ఏర్పడును.విమానములలో నిద్రించుటకు సౌకర్యములు వుండును. ఢిల్లీనుండి బయలు దేరు విమానమునాగపూరుమీదుగా సరాసరి మద్రాసుకు, బొంబైనుండి బయలు దేరు విమానము సరాసరి కలకత్తాకు, కలకత్తానుండి బయలు దేరునది సరాసరి బొంబైకి వెళ్ళును.

టెలిగ్రాఫ్ తీగెల అపహరణ

న్యూఢిల్లీ, నవంబర్ 8 : ఢిల్లీ పరిసరములలో ఎవరో దుండగులు 2000 గజముల పొడవుగల టెలిగ్రాఫ్‌తీగెను కత్తిరించి ఎత్తుకొనిపోయిరి. అందుచేత కొన్ని ప్రదేశములకు ఢిల్లీకి టెలిగ్రాఫ్ సంబంధములు తెగిపోయినవి. రాబట్టునే పందులో కొంత టెలిఫోన్ తీగెను కత్తిరించి ఎత్తుకొనిపోయెను.

హంతకుడు గిరంద్ సింగును పట్టినవారికి 5 వేలు బహుమానము

లక్నో, నవంబరు 7 : ఈటాజిల్లాకు చెందిన ప్రసిద్ధబందిపోటు దొంగయూ హంతకుడు అయిన గిరిందసింగును గాని అతని శవమునుగాని పట్టుకొనుటకు యు. పి. పోలీసువారు బ్రహ్మాండమైన ప్రయత్నము లుచేయుచున్నారు. అతను ఈటాజిల్లాలోను పరిసరములలోనూ అనేక హత్యలు చేసి ప్రజలకు సింహస్వప్నము గానున్నాడు. అతనిని అరెస్టుచేయుటకు సాయుధబలములను నియమించుటయే కాక అతనిని పట్టుకొన్నవారికి 5 వేలరూపాయలు బహుమానముగా ప్రభుత్వము ప్రకటించెను.

రష్యా ఆతిధ్యము

ఇండియా గవర్నర్ జనరలు, ప్రధాని గార్లకు

న్యూఢిల్లీ, నవంబరు 7: 31 వ రష్యా విప్లవ జయోత్సవ సందర్భమున ఇండియాలోని రష్యా రాయబారి గవర్నరు జనరలు రాజగోపాలాచారి, ప్రధాని నెహ్రూగార్లకును, అనేక మంది ఇతరులకును తిరువాన్నూరు భవనమున విందు చేసెను.


రాజస్థాన పాలకుల సమావేశము

ఉదయపూర్, నవంబరు 8: తమ స్వంత ఆస్తిహక్కులను గురించి చర్చించుటకు ఉదయపూరు మహారాజా అధ్యక్షతను రాజస్థాన సంస్థానాధీశులు నేడు సమావేశమైరి. రాజపుటానా ప్రాంతపు కమిషనరు కూడ సభలో పాల్గొనెను.

కాశ్మీరు మహారాజు

న్యూఢిల్లీ,నవంబరు 8: జమ్మూ కాశ్మీరు మహారాజు, మహారాణీ సాహేబాతో సహా జమ్మూనుండి నేటి సాయంకాలము న్యూఢిల్లీ చేరెను.

[illegible] గోదావరి జిల్లా [illegible] నవంబరు 17- సా కుంత్రియ తాడేపల్లి గూడెం[illegible] జిలా మహాజనసభ జరుగునని దద్దాల లక్ష్మీ సత్యనారాయణమ్మగారు వ్రాసిరి.



Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No 7. Thambu Chetty Street, G. T. Madras.